



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 3 ఆగస్టు 2025 పేజీలు 12


# కొత్త రేషన్ కార్డుల పంపిణి

▸▸ బంట్వారం మండలానికి పారిశ్రామిక పరిశ్రమ తెచ్చే ఆలోచన ఉంది

▸▸ పేద ప్రజల కలలను సాకారం చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం ▸▸ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



బంట్వారం, మేజర్ న్యూస్ (ఆగస్టు 02)ః వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం బంటారం మండల కేంద్రంలో సుధాకర్ గౌడ్ ఫంక్షన్ హాల్ లో తాసిల్దార్ విజయ్ కుమార్ అధ్యక్షతన పేదలకు రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్పీకర్ ప్రసాద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి కలను సాకారం చేయడానికి ఇందిరమ్మ రాజ్యం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. వికారాబాద్ నియోజకవర్గాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. రాబోయే రోజులలో మహిళలకు 2500, కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఆమెని కూడా తప్పకుండా నెరవేరుస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో పదేళ్ల కాలం పాటు వికారాబాద్ నియోజకవర్గం వెనుకబాటుకు గురైందని ఈ ఐదేళ్ల కాలంలో అద్భుతంగా అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మిగతా 3లో

## మానవత్వాన్ని చాటుకున్న కలెక్టర్..

- నిరుపేద కుటుంబ బాలుడి వైద్యానికై రూ .10 వేల ఆర్థిక సహాయం...



పరిగి, మేజర్ న్యూస్ (ఆగస్ట్ 2) మానవత్వాన్ని చాటుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్. పరిగి పట్టణానికి చెందిన నిరుపేద కుటుంబ బాలుడి వైద్యానికై రూ.10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. మిగతా 3లో

## కాంగ్రెస్ పార్టీ బి.సిలను మోసం చేసింది




మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 2)ః కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ బిసి లను మోసం చేసిందని బిజెపి నాయకులు అన్నారు. మిగతా 2లో

## ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఆగస్టు 02) : ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని జే ఎం ఆర్ గార్డెన్ లో అబ్దుల్లాపూర్మెట్ మండల తహాసిల్దార్ సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీకి చెందిన అర్హులైన లబ్ధిదారులకు కమీషనర్ అమరేందర్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మిగతా 2లో

## అసంపూర్తిగా పాఠశాల భవన నిర్మాణ పనులు

▸▸ వసతులు లేక సంగెం పాఠశాల విద్యార్థుల అవస్థలు ▸▸ వసతులు కల్పించాలని కోరుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



సంగెంలోని ప్రభుత్వ పాఠశాల



డోర్లు, నీటి సదుపాయం లేక శిథిలావస్థకు చేరిన బాత్‌రూంలు

కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): కేశంపేట మండలం సంగెం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తరగతి గదులు, సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పాఠశాలలో 8వ తరగతి వరకు క్లాసులు నిర్వహిస్తుండగా 117 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. సరిపడా తరగతి గదులు లేక ప్రస్తుతం 4 తరగతి గదుల్లోనే 8 తరగతులను నిర్వహిస్తూ ఉపాధ్యాయులు కాలం వెళ్లదీస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2023 మార్చి నెలలో పాఠశాలలో 5 అదనపు తరగతి గదులు, కాంపౌండ్ వాల్, కిచెన్ షెడ్, బాత్‌రూంల నిర్మాణానికి మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా 88 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరయ్యాయి. నిధుల మంజూరితో పనులు ప్రారంభించిన కాంట్రాక్టర్ బేస్‌మెంట్, ఫిల్లర్ల నిర్మాణం వరకు పనులు నిర్వహించాడు. మిగతా 2లో

# విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి




జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 02):విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించేలా నారాయణ స్కూల్ ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలోని నారాయణ పాఠశాలలో శనివారం క్యాబినెట్ వేడుకలు శనివారం ఎంతో అద్భుతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ స్కూల్ జిఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు, హై స్కూల్ ఆర్

### నారాయణ స్కూల్‌లో ఘనంగా క్యాబినెట్ ఇన్స్టాలేషన్ వేడుకలు

అండ్ డి శివరంజని, మహేశ్వరి, కోఆర్డినేటర్ సృజన్ రాథోడ్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా అన్ని రంగాలలో నారాయణ స్కూల్ విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో ముందడుగు వేయాలని ఆశీర్వదించారు.నాయకులుగా గెలిచిన విద్యార్థులు హెడ్ బాయ్ సౌరవ్, హెడ్ గర్ల్ నిత్యశ్రీ, డిప్యూటీ హెడ్ బాయ్ సాయి వంశీ, డిప్యూటీ హెడ్ గర్ల్ ఆంజనేయ శ్రీ, జూనియర్ హెడ్ బాయ్ మోక్షిత్, జూనియర్ హెడ్ గర్ల్ వితీషలను అభినందించి బ్యాడ్జీలను అందజేశారు. అనంతరం మహేశ్వరి మాట్లాడుతూ. విద్యార్థులు భవిష్యత్తులో నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి రీజినల్ సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ జ్యోతి రెడ్డి, ప్రిన్సిపల్ రవికుమార్, వాయిస్ ప్రిన్సిపల్, సాఫ్ట్ స్కిల్ ట్రైనర్ ప్రియాంక, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ హెరిఒల్ల సంతోష్ కుమార్‌కు డాక్టరేట్ అవార్డు

### బాలాపూర్ జర్నలిస్టుకు అరుదైన గౌరవం







బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 02): జర్నలిస్ట్ వృత్తిలో అంకితభావం సామాజిక సేవ అనాథుల పట్ల ఆప్యాయత కలిగివున్న సోషల్ మీడియా హెరిఒల్ల సంతోష్ కుమార్ కు డాక్టరేట్ అవార్డు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాలాపూర్ రిపోర్టర్ సంతోష్ కుమార్ కు అరుదైన గౌరవం లభించింది. జర్నలిస్టు వృత్తిలో అంకితభావం సామాజిక సేవ అనాథల పట్ల ఆప్యాయత మూవదైవాల పట్ల మమకారంతో విశేష సేవలు చేస్తున్న హెరిఒల్ల సంతోష్ కుమార్ కు పెండిప్ మినిస్ట్రీస్ తెలంగాణ ఆధ్వర్యంలో డాక్టరేట్ ఆఫ్ సోషల్ సర్వీస్ ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యంగ్ ఎంటర్ సీనియర్ నెల్సన్ మండేలా ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... లాభార్జన లేకుండానే సేవే మార్గంగా విశేష సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ప్రోత్సాహం అందించడంతో వారికి మరింత బాధ్యత సేవ చేయాలనే మార్గాన్ని రెట్టింపు చేస్తాయని అన్నారు. గౌరవ డాక్టరేట్ అవార్డుతో సత్కరించిన ఫ్రెండిస్ట్ మినిస్ట్రీస్ తెలంగాణ నిర్వాహకులు డాక్టర్ పి వి పి అంజనీకుమారి డాక్టర్ అల్లూరి విల్సన్, గౌరవ ముఖ్య అతిథులు సినీ నటులు మా ఈసీ మెంబర్ డాక్టర్ చింతకుంట మాణిక్యాణిక్ రావు, సీనియర్ జర్నలిస్టు హాస్యబ్రహ్మ, డాక్టర్ శంకర్, నారాయణ, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు డాక్టర్డాక్టర్ ఎన్ ఇందిరా కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు చేరవేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వచ్చే విధంగా చూస్తామని, మున్సిపల్ పరిధిలో వార్డ్ ఆఫీసర్ లు ఇంటింటికి వెళ్లి అర్హులైన వారికి రేషన్ కార్డులు పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికి అదే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో 100 కోట్ల రూపాయలతో మున్సిపాలిటిని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, మాజీ కౌన్సిలర్లు కోశికె ఐలయ్య, మర్రి మాధవి మహేందర్ రెడ్డి, కాకుమాను సునీల్, మేతరి అనురాధ దర్శన్, కంబాలపల్లి ధనరాజ్, నక్క శివలింగం గౌడ్, నాయకులు సామ భీం రెడ్డి, కొంతం వెంకట్ రెడ్డి, బొక్క వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బి.సిలను మోసం చేసింది




**మొదటిపేజీ తరువాయి...** బిజెపి పార్టీ పిలుపు మేరకు ఇందిరా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమానికి మణికొండ మున్సిపల్ నుండి మున్సిపల్ బిజెపి నాయకులు మున్సిపల్ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ధర్నాకు బయలుదేరారు. ఈ సందర్భంగా కామారెడ్డి బిసి డిక్లరేషన్‌పై కాంగ్రెస్ కుట్రలు చేసి కపట నాటకం ఆడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ వందన నగేష్, మాజీ కో అప్షన్ నెంబర్ జయలక్ష్మి, మహిళా మోర్చా అధ్యక్షురాలు అనిత అప్పల, సిహెచ్ ఇందిరా, మున్సిపల్ వైస్ ప్రసిడెంట్ సి. సంగీత, మున్సిపల్ వైస్ ప్రసిడెంట్ వెంకటాచారి, మధు ఒర్స్ సెక్రటరీ ఆనంద్‌రావు, ఓబిసి మోర్చా రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు బి. శివకుమార్, శంకర్‌సింగ్, వేణు, మున్సిపల్ జనరల్ సెక్రటరీ శివరాంరెడ్డి, మున్సిపల్ కోశాధికారి వై. యాదయ్య, బి. శివకుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా పాఠశాల భవన నిర్మాణ పనులు



అసంపూర్తిగా నిలిచిపోయిన అదనపు తరగతుల భవన నిర్మాణం



2023 మార్చి నెలలో అదనపు తరగతి గదులు, కిచెన్ షెడ్, బాత్‌రూంలు, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు ప్రారంభం రోజున వేసిన శిలాఫలకం

**మొదటిపేజీ తరువాయి...**

జరిగిన పనులకు బిల్లులు రాకపోవడంతో పనులను అర్ధాంతరంగా నిలిపివేశారు. అప్పటి నుండి పాఠశాల భవన నిర్మాణ పనులు సాగక, సరిపడా తరగతి గదులు లేక, విద్యార్థులు, ఉపాధ్యాయులకు బాత్‌రూంలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న పట్టించుకునే నాథుడే లేకపోయాడు. ప్రస్తుతం వర్షాకాలం వానలు కురుస్తుండడంతో విద్యార్థులకు క్లాసుల నిర్వహణ కష్టతరంగా మారిందని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే నాయకులు, సంభంధిత అధికారులు చొరవ తీసుకుని అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణ పనులు పూర్తి చేసి, కిచెన్ షెడ్, బాత్‌రూంలు, కాంపౌండ్ వాల్‌ను నిర్మించాలని ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## వ్యక్తి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 02):వ్యక్తి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. కాటేదాన్ బృందావన కాలనీకి చెందిన తాగరే కిరణ్ కుమార్ గత నాలుగు సంవత్సరాలుగా తుక్కుగూడలో ఉన్న హిందుస్థాన్ పోర్టబుల్ క్యాబిన్సులో అకౌంటెంట్ గా పని చేస్తున్నాడు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఉత్తర్ ప్రదేశానికి చెందిన అతని స్నేహితుడు గల్ఫర్ రాజా (28) అదే కంపెనీలో వారితోపాటు వెల్డింగ్ అధికారిగా పనిచేస్తున్నాడు. అతను కంపెనీలో చేరే సమయంలో రూ.1,68,303 లను అడ్వాన్సుగా తీసుకున్నాడు. అయితే దాదాపు 7 నెలల క్రితం, అతను పనికి రావడం మానేసి ఉత్తర్ ప్రదేశ్ కు తిరిగి వెళ్ళాడు. అప్పటినుండి కంపెనీ యాజమాన్యం అతని స్నేహితుడు అతని మొబైల్ ఫోన్ ను సంప్రదించి అడ్వాన్స్ మొత్తం తిరిగి ఇవ్వాలని, లేదా కంపెనీలో తిరిగి పనిచేయాలని అభ్యర్థించారు. గత నెల 30న గల్ఫర్ రాజా కంపెనీ ప్రాంగణాన్ని సందర్శించి, తాను తిరిగి పని ప్రారంభించి, అడ్వాన్స్ తిరిగి చెల్లిస్తానని హామీ ఇచ్చాడు. అతని హామీ ఆధారంగా కంపెనీ యాజమాన్యం అతన్ని తిరిగి పనిలో చేర్చుకున్నారు. గత నెల 31న గల్ఫర్ రాజా మధ్యాహ్నం 1: గంటల వరకు కంపెనీలో ఉన్నప్పటికీ, అతను ఏ పని చేయకుండా సాయంత్రం 6 గంటల ప్రాంతంలో కంపెనీ నుండి వెళ్లిపోయాడు. అనంతరం అతని జాడ కనిపించలేదు. అప్పటినుండి అతని ఫోన్ నెంబర్ కు కాల్ చేస్తున్న అది స్విచ్ ఆఫ్ అని ఉంది. దీంతోపాటు అతను ఇంటికి కూడా తిరిగి రాలేదని అతని కుటుంబ సభ్యులు ఆరోపించారు. దీంతో తగు చర్యలు తీసుకోవాలని కిరణ్ కుమార్ పహాడి షరీఫ్ పోలీసులను సంప్రదించాడు. అతని ఫిర్యాదు మేరకు పై విషయాల ఆధారంగా కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బీసీలకు చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా బిజెపి ఓబీసీ మహా ధర్నా



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 02): కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం పేరుతో 10 శాతం ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తూన్నా మోసానికి వ్యతిరేకంగా బిజెపి ఓబీసీ మోర్చా మహా దర్న కార్యక్రమం నిర్వహించారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కమీటి ఆధ్వర్యంలో ధర్నా చౌక్ లో ఏర్పాటు చేసిన బీసీ సామాజిక వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం పేరుతో10 శాతం ముస్లింలకు రిజర్వషన్లు కల్పిస్తూ బీసీ లకు చేస్తున్న మోసానికి వ్యతిరేకంగా బిజెపి ఓబీసీ మోర్చా మహా దర్నా కార్య క్రమంలో కార్యకర్తలు నాయకులతో కలిసి పాల్గొన్న బిజెపి రాష్ట్ర సీనియర్ కార్యవర్గ సభ్యులు మాజీ సింగల్ విండో చైర్మన్ కోలన్ శంకర్ రెడ్డి, సండిప్ కుమార్, ఆర్ శేఖర్ రెడ్డి, కాసోజు జనార్దన్, నర్సింగ్ రావు, ఆర్ మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి , ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.. కే లక్ష్మణ్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, మనోహర్ రెడ్డి , ఎన్వీఎస్ ప్రభాకర్ , ఎందరు నేతలు బీసీలకు మద్దతుగా ధర్నాలలో పాల్గొన్నారు.



### సిఐ రాఘవేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సాంబశివ

జల్ పల్లి, మేజర్ (న్యూస్ ఆగస్టు 02):పహాడీ షరీఫ్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన రాఘవేందర్ రెడ్డిని శనివారం మహేశ్వరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.

# తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి

- **236 మంది విద్యార్థులకు ...**
  **185 మంది హజరు ...51 మంది విద్యార్థులు గైరాజర్**
- **విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిచాలి ...**
- **గోట్లపల్లి మోడల్ స్కూల్‌ను పరిశీలించిన**
- **పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్,**
  **ఎంఈఓ నర్సింగ్ రావు**

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 01)ః** తెలంగాణ ఆదర్శ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని ... విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిచాలని పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు శుక్రవారం పెద్దేముల్ మండల గోట్లపల్లి తెలంగాణ ఆదర్శ పాఠశాలను తనికి చేశారు. మద్యాహ్న భోజనంలో విద్యార్థులకు వండించే బియ్యంను పరిశీలించా రు. వర్షాకాలంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అదేశించారు.మెను ప్రకారం బోజనం పెట్టాలన్నారు. ఈ సందర్భంగా తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ మాట్లాడుతూ మెను ప్రకారం భోజనం పెట్టాలని ... పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని ... విద్యార్థులు గైరాజ్ కాకుండా చుడాలని ... నాణ్యమైన విద్యను అందేల చుడాలని ... విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్నా భోజనం రుచికరంగా ఉండేల చుడాలని ప్రిన్సిపాల్ గాయత్రికి సూచించారు. శుక్రవారం పాఠశాలను తనికి చేయగా మొత్తం 236 మంది విద్యార్థులకు 185 మంది విద్యార్థులు హజరు కాగ , 51 మంది విద్యార్థులు గైరాజ్‌కావడం ఏమిటని తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, ఎంఈఓ నర్సింగ్‌రావులు ప్రశ్నించారు. గత ఏడాది ఎంత మంది విద్యార్థులు ఉన్నారని అడుగగా 295 మంది ఉన్నారని ప్రిన్సిఫాల్ గాయత్రి తెలియచేశారు. ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం ఫ్రైవేట్ పాఠశాలలకు ధీటుగ ప్రభుత్వం ఆదర్శ పాఠశాలల్లో కూడ అన్ని వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. ఇప్పటికైన విద్యార్థుల సంఖ్యను పెంచేల కృషి చేయాలన్నారు.అనంతరం వంట గదిని పరిశీలించగా సుమారు ఎనమిది నెలల నుండి మధ్యాహ్నా భోజన బిల్లు లేదని, అప్పు చేసి వంటలు చేయవలసి వస్తుందని , కనీసం వంట గ్యాస్ లేక వంటలు కట్టెల పోయ్యిలపై వండ వలసి వస్తుందని వంట ఆయలు సునిత, జయలు తహసీ ల్ధార్‌కు వివరించారు. ప్రభుత్వం నుండి రెండు నెలకు ఓ సారి మధ్యాహ్నా భోజన బిల్లులు వచ్చేల చూడాలని ఆయలు అధికా రునలు కోరారు. ఈ విషయాన్ని తప్పకుండా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతామని ఎమ్మార్వో, ఎంఈఓలు తెలియచేశారు. మిషన్ భగీరథ నీరు పాఠశాలకు రావడం లేదని, గోట్లపల్లి పంచాయతికి ప్రత్యేక అధికారికి ఎమ్మార్వో ఉండటంతో ఈ విషయాన్ని గ్రామ పంచాయతి కార్యదర్శితో మాట్లాడి నీరు వచ్చేల చుడాలని ఎమ్మార్వో తెలియచేశారు. మండల విద్యాధికారి నర్సింగ్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు ఇచ్చె గుడ్లు తప్పకుండా ఇవ్వాలని , గుడ్లు సక్రమంగా ఇవ్వడం లేదని పిర్యాదులు వస్తే విచారణ చేపట్టి తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణి

*మొదటిపేజీ తరువాయి...* నియోజకవర్గంలో 600 కోట్ల రూపాయలు తీసుకొచ్చి గల్లి గల్లికి ప్రతి గ్రామంలో 60 లక్షల నుంచి కోటి రూపాయల వరకు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. వికారాబాద్ నియో జకవర్గంలో పెద్ద ఎత్తున పారిశ్రామిక కారిడార్లు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి చర్యలు తీసుకుం టున్నట్లు పేర్కొన్నా రు. మారుమూల బంటారం మండలంలో ఉపాధి అవకాశాలు కల్పించడానికి పారిశ్రామిక పరిశ్రమను ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బంటారం మండలాల్లోని వివిధ గ్రామాల రేషన్ కార్డు లబ్ధిదారులకు744 మందికి మంజూరు పత్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళా మణులందరికీ శుభాకాంక్షలు అందజేశారు. అంతేకాకుండా ప్రతి ఒక్క అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత నాదని అన్నారు. ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకున్న వెంటనే వారికి ఇల్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామని ఎవరు కూడా అధైర్య పడకూడదని అన్నారు. బంటారం మండలంలో గత పది సంవత్సరాలుగా యాచారం, తురమామిడి, రొంపల్లి రోడ్లు ధ్వంసం కావడంతో ప్రజల నుంచి నాయకులనుంచి వచ్చిన విన్నపాన్ని గుర్తించి ఆ రోడ్లను వెంటనే పనులు ప్రారంభించడానికి మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మహేందర్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, డిప్యూటీ తాసిల్దార్ మహేష్ కుమార్, ఆర్ ఐ రామ్ గోపాల్, బంటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటేశం, పార్టీ మాజీ ఎంపీపీ ప్రభాకర్, పురుషోత్తం రెడ్డి, రొంపల్లి మాజీ సర్పంచ్ రాధాకృష్ణ గౌడ్. ఎక్స్ ఎంపిటిసి భర్త ఆర్జి శ్రీనివాస్. నరసింహారెడ్డి, తలారి వెంకటయ్య హరీశ్వర్ రెడ్డి, మొగులయ్య, సుధాకర్ గౌడ్, యాదగిరి, అంజిల్ రెడ్డి, రంగారెడ్డి మోహన్ రెడ్డి, శాకం నరసింహులు, కే వీరేశం, తౌఫిక్, అజీమ్, జనగాం ప్రభాకర్ యాదవ్ అలంపల్లి శ్రీనివాస్ యాదవ్, నుర్ణంపల్లి నర్సింలు.శాకం రాములు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు పార్టీ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న నాయకులు, ప్రజలు

# గోపాల్‌పూర్‌లో ఆహర భద్రత కార్డులు పంపిణి

పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 02)ః పెద్దేముల్ మండల గోపాల్‌పూర్ గ్రామంలో శనివారం లబ్ధిదారులకు ఆహర భద్రత (రేషన్‌కార్డులను) పంచాయతి అధికారులతో పాటు నాయకులు గ్రామ పంచాయతి కార్యాలయం వద్ద పంపిణి చేశారు.గోపాల్‌పూర్ గ్రామానికి పూర్తి స్థాయిల్లో లబ్దిదారులకు అందలేదని, మళ్లీ విడుతలో రావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యువజన సంఘం అధ్యక్షుడు బోయిని మహేష్‌కుమార్, గ్రామ కమిటి అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, గ్రామ బీసీ సంఘం అధ్యక్షుడు రమేష్ చారి, గ్రామ ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య, ఇందిరమ్మ కమిటి సభ్యులు బాల్‌రాజ్ ,శివకుమార్, జెన్నప్ప,గ్రామ పంచాయతి కార్యదర్శి రషీద్‌పాషా, కారోబార్ కృష్ణతో పాటు తదితరులు పాల్గోన్నారు. పలువురు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు ఇండ్లు, రేషన్ కార్డులు అందటం జరుగుతుందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్‌పాలనలో ఒక్క రేషన్ కార్డు, ఒక్క ఇల్లు కూడ అందలేదన్నారు. అర్హులందరికి ఇందిరమ్మ ఇండ్లతో పాటు రేషన్‌కార్డులు తప్పకుండా రాబోతాయన్నారు.



# విధులకు హాజరుకాని అంగన్వాడి టీచర్




**దోమ, మేజర్ న్యూస్ (ఆగస్టు 02)ః** దోమ మండల పరిధిలోని గుండాల్ గ్రామంలో అంగన్వాడి టీచర్ తన ఇష్టానుసారంగా విధులను నిర్వహిస్తుంది. శనివారం నాడు ఉదయం నుండి అంగన్వాడి కేంద్రాన్ని తెరిచి ఉంచారు కానీ అక్కడికి అంగన్వాడి టీచర్ విధులకు హాజరు కాలేదు. పై అధికారులకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇష్టానుసారంగా విధులకుగై హాజరవుతున్నట్లు స్థానికులు తెలుపుతున్నారు. దీంత ఆమె తీరుతో గ్రామంలోని చిన్నారులు గర్భిణీలకు ఇబ్బందిగా మారినట్లు తెలుస్తుంది. ఈ విషయమై గ్రామస్తులు మండల కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల రామచంద్ర రెడ్డి దృష్టికి తేగ అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ అంగన్వాడి టీచర్ విధులకు సరిగ్గా హాజరు కావడం లేదని తెలిసింది కావున వెంటనేపై అధికారులు స్పందించి చర్య తీసుకొని వేరే వారిని నియమించాల్సిందిగా ఆయన కోరారు.

# ఆత్మూర్ పాఠశాలను తనికి చేసిన సబ్‌కలెక్టర్ ఉమా శంకర్

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (అగష్టు 02)ః** పెద్దేముల్ మండల ఆత్మూర్ ప్రాథమిక పాఠశాలను శనివారం తాండూరు సబ్‌కలెక్టర్ ఉమా శంకర్ తనికి చేశారు. శుక్రవారం పాఠశాల వరండాల్లో పై కప్పు పెచ్చులు రాలడం ... విద్యార్థులకు ప్రమాదం నుండి తప్పిందన్న విషయం తెలియడంతో శనివారం ఉదయం వెంటనే పాఠశాలను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ప్రమదం ఉన్న గదిలో కాకుండా విద్యార్థులకు మరో గదిలో ఉంచి విద్యాభోదనలు చేయించేల చర్యలు తీసుకరోవాలని మండల విద్యాధికారి నర్సింగ్ రావుకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం మధ్యాహ్న భోజనంను తనికి చేశారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం ఇవ్వాలని , గుడ్లు తప్పకుండా ఇచ్చెల చర్యలు తీసుకోవాలన్నారు. నాణ్యమైన విధ్యను అందచేయాలని అక్కడి ఉపాధ్యాయులకు తెలియచేశారు. పాఠశాలల్లో ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకరావాలని మండల అధికారులతో పాటు ఉపాధ్యాయులకు సూచించారు. ప్రమాదం ఉన్న గదిలో విద్యార్థులకు కూర్చో పెట్టరాద న్నారు. వారితో పాటు మండల విద్యాధికారి నర్సింగ్ రావు ఉన్నారు.అదేవిదంగా మండలంలో పాఠశాల గదులు ప్రమాదం ఉన్నాయో వెంటనే పరిశీలించి, సమాచారం ఇవ్వాలని ఎంఈఓకు తెలియచేశారు.


మధ్యాహ్నా భోజన పథకాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్



పెద్దేముల్ మండల ఆత్మూర్ పాఠశాలల్లో పై కప్పు ఊడి పడటంతో పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ ఉమా శంకర్

# పింఛన్‌దారులను మోసం చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి



### -ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 2) ఃరాష్ట్రంలోని పింఛన్‌దారులను సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. ఆగస్టు 13న ఛలో హైదరాబాద్ దివ్యాంగుల మహా గర్జనకు సంబంధించిన సన్నాహక సదస్సుకు మద్దతుగా ఎమ్మార్పీస్, తెలంగాణ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం చేవెళ్ల వెంకటేశ్వర గార్డెన్‌లో చేవెళ్ల, రాజేంద్రనగర్ నియోజకవర్గాల వికలాంగుల చేయూత ఫించన్‌దారుల మహాగర్జన సన్నాహక సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు సామాజిక ఫించన్ రూ.4వేలు, దివ్యాంగుల ఫించన్ రూ.6వేలు, తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రూ.15వేల ఫించన్‌ను మంజూరు చేసి హామీ ఇచ్చిన రోజు నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన కండరాల క్షీణత వ్యాధిగ్రస్తులకు రాష్ట్ర ప్రభుత్వం నెలకు రూ.15వేల పింఛన్ ఇవ్వాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో నెలకు రూ.15వేలు ఇస్తున్నారని, మన రాష్ట్రంలో ఎందుకు ఇవ్వరని ప్రశ్నించారు. పింఛన్ ఇవ్వకపోతే సీఎం పదవికి రాజీనామా చేయాలని మండిపడ్డారు.

# 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు ఉద్యమం ఆగదు : బిజెపి

▶▶ బీసీ ధర్నాకు తరలిన బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ నాయకులు ▶▶ బడంగ్ పేట్ బిజెపి అధ్యక్షుడు రామిడి వీర కర్ణ రెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్( ఆగస్టు 02): కామారెడ్డి డిక్లరేషన్ లో ముఖ్యమంత్రి చెప్పినట్టు, 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు భారతీయ జనతా పార్టీ ఉద్యమం ఆగదని తెలిపారు.మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం నాడు జరిగే బీసీలకు న్యాయం జరగాలని ధర్నాకు తరలి వెళ్లారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం కేటాయిస్తూ చట్టం తీసుకురావడం జరిగిందిని పేర్కొన్నారు. కానీ 42 శాతం బీసీలకు కేటాయించిన దానిలో 10 శాతం ముస్లింలకు కేటాయించడం, బీసీలను మోసం చేసినట్లే అని దీనిని, ఖండిస్తూ ఏదైతే కామారెడ్డి డిక్లరేషన్లు పార్టీ చెప్పినట్టు 42 శాతం బీసీలకు ఇచ్చేవరకు ఉద్యమం ఆగదు అని ఈ సందర్భంగా రామిడి వీర కర్ణ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వీర కర్ణ రెడ్డి మాట్లాడుతూ... ముఖ్యమంత్రికి భారత రాజ్యాంగం గురించి తెలియదని, కానీ 42 బీసీ శాతం ఏ విధంగా కేటాయిస్తారో చెప్పాలని భారత రాజ్యాంగం ప్రకారం 50 శాతం రిజర్వేషన్లు మించకూడదు అని తెలియదా అని ప్రశ్నించారు...? ఈ 42శాతం అనేది బీసీలను మభ్య పెట్టడానికి తప్ప దీని వల్ల బీసీలకు జరిగే న్యాయం ఏమైనా ఉందా అని అడిగారు. నిజంగా మీకు బీసీల మీద ప్రేమ ఉంటే తెలంగాణ క్యాబినెట్లో బీసీ మంత్రులు ఎంతమంది..? అమలు కానీ హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను నిలదీస్తున్నారు. అని బీసీ 42 శాతం రిజర్వేషన్ ముందేసుకుని ఇది బీసీ నాయకులతో మీరు ఆడుతున్న ఆటలు కావా అని అడిగారు. రోజురోజుకు భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణ చూసి ఓర్వలేక భారతీయ జనతా పార్టీని బదిలాం చేసే కార్యక్రమం తప్ప మీరు ఇంకా ఏమీ చేయలేరు. ప్రజలు అన్ని



గమనిస్తూనే ఉన్నారు. రాబోయే రోజుల్లో జరిగే స్థానిక ఎన్నికల్లో గాని మున్సిపల్ ఎన్నికల్లో గాని భారతీయ జనతా పార్టీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. నిజంగా కాంగ్రెస్ పార్టీకి బీసీల మీద గౌరవం ఉంటే 42 శాతం రిజర్వేషన్లు ముస్లింల 10 శాతం తీసివేయాలని కోరుకుంటూ బీసీలకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తి లేదని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ప్రధాన కార్యదర్శి దడిగా శంకర్, కోశాధికారి జనార్దన్ రెడ్డి, నరేష్, బీసీ నాయకులు కుమారస్వామి చారి,బీసీ నాయకుల కాటి కుమార్, జీవి కోటేష్, కందిగంటి సాయి, ఆర్ల శ్రీహరి, ఆంజనేయులు, గణేష్, కురుమ సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులందరికి చదువుతో పాటు సంస్కారం ముఖ్యం

▶▶ అవురుపల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌లో ముగిసిన సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం ▶▶ జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు పాదపూజ చేసిన విద్యార్థులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): పాశ్యాత్య పోకడలు మితిమీరుతున్న వర్తమాన సమాజంలో విద్యార్థులందరికి చదువుతో పాటు సంస్కారం నేర్పించడం ఎంతో ముఖ్యమని మాడ్గుల మండల విద్యాధికారి సర్దార్ నాయక్, వందేమాతర ఫౌండేషన్ ప్రతినిధులు మాధ వరెడ్డి, నర్సిరెడ్డిలు అన్నారు. జన్మనిచ్చిన తల్లిదండ్రలు, విద్యానేర్పిన గురువులతో పాటు దేశం పట్ల విద్యార్థుల్లో భక్తి భావాలను పెంపొందించడానికి ఆచార్య రమేష గురూజీ ఆధ్వర్యంలో అవురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం అభినంధనీయమని వారు పేర్కొన్నారు. అవురుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 5రోజులుగా నిర్వ హించిన సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం శనివారం ముగిసింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి సర్దార్‌నాయక్ ఆధ్వర్యంలో మారవ అభ్యుధయ అధ్యయన సంస్థ, సహజ ఆనంద యోగాల సహకారంతో ఏర్పాటుచేసిన ముగింపు కార్యక్రమానికి వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు భట్టు నర్సిరెడ్డి, ఎడ్మ మాధవరెడ్డి, అనంత్‌రెడ్డి, జిహెచ్‌ఎంలు శంకర్, రవీందర్, పర్వతాలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాల విద్యార్థులంతా తమకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు, విద్యనేర్పిన గురువులకు అత్యంత భక్తిశ్రద్ధలతో పాదపూజ చేసి ప్రేమను చాటుకున్నారు.అంతకుముందు పాఠశాల విద్యార్తులు చేసిన విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎంఇఓ సర్దార్‌నాయక్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు, వ్యక్తిత్వ వికాసం గురించి కేవలం ఉపాధ్యాయులపైనే వదిలిపెట్టకుండ ఇంటివద్ద తమ పిల్లలు చేస్తున్న కార్యక్రమాలు, నడవడిక పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి వారు ఎలాంటి చెడు అలవాట్లకు దగ్గర కాకుండ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తమ పాఠశాలలో సంస్కార వికాస సాధన – యోగా విజ్ఞాన శిబిరం ఏర్పాటుచేసిన ఆచార్య రమేష్ గురూజీకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు కరుణ, అలివేలు, సౌజన్య, హేమలత, నాగార్జున, సుధాకర్, ప్రవీణ్, శ్రీధర్, ప్రసాద్, అఖ్మల్, మల్లేష్, విద్యార్థినీ, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# ముర్రుపాలు శిశువుకు ఆరోగ్యం : సీడీపీవో శాంతి శ్రీ




మహేశ్వరం, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యకమని సీడీపీవో శాంతి శ్రీ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శనివారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ మహేశ్వరం పరిధిలోని తుమ్మలూరు అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లివారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ తల్లిపాలు ముందుగా వచ్చే ముర్రుపాల ప్రాముఖ్యతను వివరించారు.పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టిస్తే శిశువుకు ఆరోగ్యకరమైన ఎదుగుదల, తల్లులు ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లులు, పిల్లలకు పాలు ఇవ్వడం వలన గర్భాశయ కాన్సర్, రొమ్ముకాన్సర్ వంటి రోగాలు దరి చేరకుండా ఉంటాయని ఆమె సూచించారు. శిశువకు తల్లిపాలు పట్టించకపోవడం వలన భవిష్యత్‌లో వారు చెడు వ్యసనాల భారీ పడే అవకాశం ఉందన్నారు.తల్లిపాలు పిల్లలకు అమృతం లాంటివని శాంతి శ్రీ పేర్కొన్నారు.కార్యక్రమంలో సూపర్‌వైజర్ సువర్ణ,అంగన్వాడీల ఉపాధ్యాయులు, బాలింతలు, తల్లులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల అనర్హత మీద మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదు

### జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 02): ఎమ్మెల్యే అనర్హతపై మాట్లాడే నైతిక అర్హత బీఆర్ఎస్ నాయకులకు లేదని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి అన్నారు. శనివారం ఓ ప్రకటనలో తెలుపుతూ పార్టీ ఫిరాయింపులను పరాకాష్టకు తీసుకపోయింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఉండగా టీఆర్ఎస్ అధినేత ఒటెందు పోకడలని నచ్చని టీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఎమన్నాడో గుర్తు చేసుకోవలన్నారు. రాజశేఖర్‌రెడ్డి శాసనసభ్యులను సంతలో పశువులను కొన్నట్లు కొంటున్నాడని, తాను అధికారంలోకి వచ్చాక తెలుగుదేశం,కాంగ్రెస్, వైఎస్ఆర్ కాంగ్రెస్ నుండే కాకుండా సిద్దాంతాలకు మారు పేరుగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ ఎమ్మెల్యేను వదల్లేదని ఆరోపించారు.2014 నుండి 2023 వరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలను బీఆర్ఎస్‌లో చేర్చుకుని మండ లిలో కాంగ్రెస్ పార్టీ లేకుండా చేసింది బీఆర్ఎస్ కాదా అని ఆయన ప్రశ్నించారు. నాడు ఇంత అప్రజాస్వామ్యంగా వ్యవహరించి నేడు నీతులు మాట్లాడుతూ ఉప ఎన్నికలకు సిద్దం కావాలంటూ నిసిగ్గుగా ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పాండురంగారెడ్డి విమర్శించారు.

# రైతులకు అందుబాటులో యూరియా

### సహకార సంఘం, రైతు ఆగ్రో,పర్టిలైజర్స్‌లలో 70 మెట్రిక్ టన్నుల నిల్వ



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఆగస్టు02): మండలంలో రైతులకు యూరియా అందుబాటులో ఉందని మండల వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, రైతు ఆగ్రో సేవా కేంద్రం, ప్రైవేట్ ఫర్టిలైజర్స్ దుఖానాలలో యూరియా నిల్వలను పరిశీలించారు. ఖరీఫ్ సీజన్‌కు సరిపడా యూరియా ప్రస్తుత 70 మెట్రిక్ టన్నులు నిల్వ ఉందని, ఈ రోజు మరో 20 టన్నుల మెట్రిక్ టన్నులు సరఫరా కానుందని ఏవో తెలిపారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందకుండా వ్యవసాయ పనులను కొసాగించాకోవానలి సూచించారు.

# పేద ప్రజల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం...

● 170మంది లబ్ధిదారులకు యాభై ఆరు లక్షల 60 వేల చెక్‌లు అందజేత ● ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి ● ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ వెల్లడి



చెక్‌లు అందిస్తున్న ఎమ్మెల్యే.

**తాండూరు, మేజర్ న్యూస్(ఆగస్టు 2):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యం కోసం పెద్ద పీట వేస్తుంది అని,పేదలు అనారోగ్యానికి గురైనప్పుడు పెద్ద పెద్ద అస్పత్రుల్లో చికిత్సలు చేసుకుంటే ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా చికిత్స కోసం డబ్బులు మంజూరు చేస్తున్నట్లు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డీ పేర్కొన్నారు.పెద్దపెద్ద జబ్బులకు కూడా చికిత్స కోసం సహాయం అందిస్తున్నట్లు ఆయన అన్నారు. తాండూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం నాడు నియోజక వర్గంలోని తాండూర్ టౌన్ తోపాటు తాండూరు, పెద్దేముల్, యాలల, బషీరాబాద్, కోట్ పల్లీ, మండలాలకు చెందిన 170మంది లబ్ధిదారు లకు యాభై ఆరు లక్షల అరవై వేల రూపాయల విలువైన సిఏం ఆర్ఎఫ్ నిధుల చెక్ లను ఎమ్మెల్యే అందజేశారు. పలువురు ప్రజాప్రతినిధులు,నేతలు, తదితరులతో కలిసి ఆయన చెక్ లు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ మాట్లాడు తూ...... పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఎలాంటి ఆందోళన చెందకుండా అస్పత్రులల్లో చేరి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుంది అని అన్నారు ఈ కార్యక్రమం లో ఉమ్మడి రంగా రెడ్డీ జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్,నేతలు అభిబ్ లాల,ప్రభాకర్ గౌడ్, మహిళనేతలు శ్రీమతి నీరజ బాల్ రెడ్డీ, మాదవి తోపాటు వివిధ మండలాలకు చెందిన వారు పాల్గొన్నారు.

# బోనమెత్తిన కీసర శ్రద్ధ కళాశాల...

● ముఖ్య అతిథిగా హాజరైన మాజీ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రజని సాయిచంద్ ● కళాశాల నుండి విద్యార్థులు బ్యాండ్ మేళాల మధ్య అమ్మవారికి బోనాల సమర్పణ



**కీసర,మేజర్ న్యూస్,(ఆగస్టు 2):** తెలంగాణ సంస్కృతి సాంప్రయాలను గుర్తు చేసేది బోనాల పండుగని ఆ వేడుకను విద్యార్థుల కోసం కీసర శ్రద్ధ కళాశాల యాజమాన్యం వైభవంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్ పేర్కొన్నారు. కీసరలోని శ్రద్ధ, స్ఫూర్తి కళాశాలల విద్యార్థులు బోనాలను ఎత్తుకొని బంగారు మైసమ్మ అమ్మవారికి సమర్పించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి కళాశాల చైర్మన్ ఎండి మదర్ ఆహ్వానం మేరకు రాష్ట్ర మాజీ గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కళాశాల చైర్మన్ మైనార్టీ అయినప్పటికీ విద్యార్థుల అభీష్టం మేరకు అమ్మవార్లకు బోనాల సమర్పణ కార్యక్రమంతో పాటు హిందు సంప్రదాయాల పండుగలను ఇంత వైభవంగా నిర్వహిస్తుండటం అభినందనీయమన్నారు. కళాశాలలో విద్యతోపాటు విద్యార్థులకు దేశ సంస్కృతి సాంప్రదాయాలను సైతం బాధ్యతగా నేర్పిస్తుండటం అభినందించదగ్గ విషయమన్నారు. తనకు రమ్మని ఆహ్వానం వచ్చినప్పటికీ కొద్దిసేపు ఉండి వెళ్దాం అనుకున్నాను కానీ ఇక్కడికి వచ్చాక మీ ఆత్మీయత అభిమానంకు సమయమే తెలియలేదని సంతోషం వ్యక్తంచేశారు. తనకు కళాశాల ఎంతో నచ్చిందని ఎప్పుడూ ఏ విషయంలో ఆహ్వానించినా కచ్చితంగా పాల్గొంటానని కళాశాల యాజమాన్యంకు మాటిచ్చారు.

కార్యక్రమంలో భాగంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర నాయకురాలు నాయకపు మాధురి మరియు కళాశాల విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. కళాశాల నుండి అమ్మవారి దేవాలయం వరకు జరిగిన బోనాల ఊరేగింపులో విద్యార్థులు ఎంతో సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎండి నజీర్ జిఎస్సార్ ట్రస్ట్ వ్యవస్థాపకులు గుర్రం శ్రీధర్ రెడ్డి కీసర మండల మాజీ ఎంపీపీ రామారం సుజాత, మేడ్చల్ నియోజకవర్గం జర్నలిస్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చినింగని బాలరాజ్, ఉపాధ్యక్షులు సుమన్ బన్నీ, మండల సోషల్ మీడియా అధ్యక్షులు గోరంటి ప్రవీణ్, నాయకులు రెడ్డబోయిన మహేష్ మంత్రాల వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు



# అమ్మవారి దయతో సుభిక్షంగా ఉండాలి...

● శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో పలారం బండి ఊరేగింపు ● అధ్యక్షలు శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్



మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్ట్ 02: బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో బోనాల జాతరకు ఆహ్వానం పలుకుతూ పలారం బండి కార్యక్రమం చేపడుతున్న బోడుప్పల్ శివాజీ యూత్ క్లబ్ అధ్యక్షుడు కొత్త శ్రీకాంత్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జడిగె సుధాకర్ యాదవ్ వారు ఆదివారం సాయంత్రం శ్రీశ్రీశ్రీ బంగారం మైసమ్మ దేవాలయం నుండి బయలుదేరునని, ప్రజా ప్రతినిధులకు, బోడుప్పల్ ప్రజానీకాన్ని సగర్వంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ.. అమ్మలగన్నా అమ్మ చల్లని చూపు దీవెనలు, కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని ఆ అమ్మవారి పలారం బండి ఊరేగింపు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివాజీ యూత్ క్లబ్ మాజీ అధ్యక్షులు, సలహాదారులు, కమిటీ మెంబర్స్ ఈగ వెంకటేష్ ముదిరాజ్, శ్రీరాములు, రమేష్, తలరి కృష్ణ యాదవ్,ముదిగొండ బిక్షపతి, కొత్త శ్రీశైలం యాదవ్, దాసరి రమేష్ యాదవ్, శ్రీరాములు, మహేష్, కాటేపల్లి సత్యం రెడ్డి, కళారి వెంకటేష్ యాదవ్, కటారి అశోక్ యాదవ్, జనిగే వెంకటేష్ యాదవ్, కొత్త వినోద్ యాదవ్, ఈగ మల్లేష్ ముదిరాజ్ ,తలారి మల్లేష్ యాదవ్, బజార్ కిరణ్ గౌడ్‌లు ఆహ్వానం పలికారు.

# కొటమర్పల్లి గ్రామస్తుల వందెండ్ల కళ నెలలో నెరవేరుస్తా...

## స్పీకర్ ప్రసాద్‌కుమార్ హామి: ఎం కృష్ణారెడ్డి



మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు 02)మర్పల్లి మండలంలోని కొటమర్పల్లి గ్రామస్తుల వందెండ్ల కళ నెలలో నెరవేరుస్తాననీ తెలంగానా స్పీకర్,జి. ప్రసాద్ కుమార్ హామిఇచ్చినట్లు బ్లాక-2 కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం .కృష్ణారెడ్డి తెలిపారు.కొటమర్పల్లి నుండి సయ్యధ్అలీపూర్ మీదుగా చిట్టంపల్లి వరకు రొడ్డ సౌకర్యం ఏర్పాటు అయితే తమక వికారాబాద్ కాని నగరానికి కాని వెళ్ళాలంటే అతి సమీపం అవుతుందని సమయం,ఖర్చు ఎంతో ఆదా అవుతుందని కొటమర్పల్లి గ్రామస్తులు గత వందెళ్ళ నుండి ప్రతి నాయకుడికి కాళ్ళ వేళ్ళా పడ్డామనీ అయిన ఆఅప్పటి పూర్తికి మాయా మాటలు చెప్పి దాటవేశారు కాని నిధులు మంజూరి ఇవ్వలేదనీ.ఈ విషయమై తమ నాయకుడైనా ప్రసాద్కుమార్‌కు వివరించగా ఓ నెలలో రొడ్డు మంజూరి ప్రోసిడింగ్ ఇప్పిస్తాననీ హామి ఇచ్చినట్లు కృష్ణారెడ్డి తెలిపారు.మర్పల్లి మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిదుతాననీ ప్రసాద్కుమార్ తెలిపినట్లు ఆయన తెలిపారు.ఈరొడ్డు మంజూరి జరిగితే కొటమర్పల్లి,సయ్యదల్లీ పూర్,చిట్టంపల్లి గ్రామస్తుల ప్రజలు ఎంతో రుణపడి ఉంటారనీ ఆయన తెలిపారు.

# పీఎం కిసాన్ 20వ విడుత కార్యక్రమాన్ని వీక్షించిన అధికారులు



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02):** పూడూరు మండలం, కంకల్ గ్రామ రైతు వేదికలో ప్రధాన మంత్రి పీఎం కిసాన్ 20వ వాయద విడుదల కార్యక్రమానికి ద్వారా జిల్లా వ్యవసాయ అధికారి రాజరత్నం హాజరైనారు. ఈ కార్యక్రమంలో, మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డా. నిర్మల, డా. పంకజ్, సహాయ వ్యవసాయ సంచాలకులు లక్ష్మి కుమారి, మండల వ్యవసాయాధికారి, విస్తీర్ణ అధికారి, రైతులు పాల్గొన్నారు. తదనంతరం పెద్దొమంతల్ గ్రామంలో పత్తి పంట పొలాలను సందర్శించారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా, పత్తిలో పారా విల్ట్ (పండాకు తెగుళ్ళు) కనిపించింది. ఎరువుల పిచికారీ - 19-19-19 : 10 గ్రాములు/లీటరు మెగ్నీషియం సల్ఫేట్ : 10 గ్రాములు/లీటరు సిఫార్సు చేయబడిందన్నారు.

## నూతన సీఐ అర్వపల్లి ఆంజనేయులకు కౌకుట్ల రాహుల్ రెడ్డి శుభాకాంక్షలు



**(కీసర,మేజర్ న్యూస్ ఆగస్టు 2):** కీసర పోలీస్ స్టేషన్‌కు ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అర్వపల్లి ఆంజనేయులను నాగారం పట్టణ బీజేపీ యువజన నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి మర్యాదపూర్వకంగా శనివారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సాయి కుమార్, సాయికిరణ్, వామన్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో పాటు భక్తిభావాల పెంపుకు తోడ్పాటు

▶▶ కడ్తాల్‌లో పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి మాజీ జడ్పిటిసి రూ. లక్షా 50వేలు, మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ రూ.2లక్షల 50వేల విరాళం

▶▶ విరాళదాతలను శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపిన ఆలయకమిటి సభ్యులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): కడ్తాల్ మండలంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూనే భక్తిభావాల పెంపుకు తోడ్పాటునిస్తానని జర్పులరాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కడ్తాల్ మాజీ జడ్పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్టర్ల ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. తన ట్రస్ట్ ద్వారా ఆపదలో ఉన్న పేదలకు తోచినవిధంగా సహకారం అందిస్తూ వారి అభిమానానికి పాత్రుడ నయ్యానని, రాబోవు రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి నిరుపేదలకు అండగా వుంటానని తెలిపారు. కడ్తాల్ మండల కేంద్రంలో ముదిరాజ్ సామాజికవర్గస్థుల అష్ట పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణ పైకప్పు కాంక్రీట్‌కు మాజీ జడ్పిటిసి తన ట్రస్ట్ ద్వారా లక్షా 50వేల రూపాయల విరాళం అందజేయగా మాజీ వైస్ ఎంపిపి ఆనంద్ 2లక్షల 50వేల రూపాయల విరాళం ఆలయ పైకప్పు ఇనుము కొరకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయకమిటి సభ్యులు, నాయకులు వారిని శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి మాజీ జడ్పిటిసి మాట్లాడుతూ ఆలయ నిర్మాణం భవ్యంగా సాగాలని, ఆలయకమిటి, భక్తులంతా ఐక్యంగా ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘము అధ్యక్షులు కేశని యాదయ్య ముదిరాజ్, సభ్యులు, నాయకులు బోల సత్యనారాయణ, బాలయ్య, బుచ్చయ్య, మిగడి జంగయ్య, రాఘవేందర్, మహేష్, నర్సింహ్మా, శేఖర్, కృష్ణ, రమేష్, లాయక్ అలీ, వెంకటేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు చిన్నతనం నుంచి నాయకత్వ లక్షణాలు అలవాటు చేసుకోవాలి

**లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ జిల్లెల్ గూడ బ్రాంచ్‌లో ఇన్వెస్టిచర్ వేడుకలు**



బాలాపూర్ మేజర్ న్యూస్(ఆగస్టు 02): ప్రతి విద్యార్థి దశలోనే నాయకత్వ లక్షణాలు అలవాటు చేసుకుంటే జీవితంలో రాణించవచ్చని తన సందేశం తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ బ్రాంచ్లో ఇన్వెస్టిచర్ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుక అనేది ఒక పాఠశాల లేదా సంస్థలో విద్యార్థి నాయకులకు లేదా క్యాబినెట్ సభ్యులకు అధికారికంగా బాధ్యతలు అప్పగించే కార్యక్రమం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన లార్డ్స్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ సిద్ధల బీరప్ప మాట్లాడుతూ...ప్రతి విద్యార్థి, విద్యార్థులు చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు అలవర్చుకుంటే జీవితంలో రాణించవచ్చునని తన సందేశంలో తెలిపారు. అదేవిధంగా లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్ వైస్ చైర్మన్ బెర్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ...విద్యార్థులు చదువుతోపాటు ఇతర రంగాల్లో తమ ప్రతిభను కనబరచడానికి ఇది ఒక మైలురాయి అని అన్నారు. ఇన్వెస్టిచర్ ఉద్దేశించి పాఠశాల డైరెక్టర్ సిద్ధాల శ్రీలత మాట్లాడుతూ... విద్యార్థి నాయకులకు మరియు క్యాబినెట్ కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విచ్చేసిన అతిథులందరు మాట్లాడుతూ.. విద్యార్థి నాయకుల ప్రమాణ స్వీకారోత్సవం వారికి ఎంతో స్ఫూర్తిని ఇస్తుందని, ప్రిన్సిపల్ తోపాటు పలువురు నేతలు పలువురు ప్రసంగించి విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు పేరెంట్స్ కి స్కూల్ యాజమాన్యం మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వకపోతే పోరాటం ఉధృతం చేస్తాం

**చేవెళ్ల నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య**





శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఆగస్టు 2) ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించకపోతే బీసీ సంఘం తరఫున పోరాటాన్ని ఉధృతం చేస్తామని చేవెళ్ల నియోజకవర్గ బీసీ సంఘం అధ్యక్షులు బండమీది వెంకటయ్య అన్నారు. శనివారం రోజున నగరంలోని ఇందిరా పార్కులో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం జరిగిన బిజెపి పార్టీ నిర్వహించిన మహాధర్నాలో బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా కామారెడ్డిలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని, బీసీలకు హామీ ఇచ్చిందని, కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు ఇచ్చే 42 శాతం రిజర్వేషన్లో 10 శాతం రిజర్వేషన్లు మైనార్టీలతో కలిపి ఇవ్వకుండా, కేవలం బీసీలకు మాత్రమే 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన అన్నారు. ప్రభుత్వం బీసిలకు ఇచ్చే రిజర్వేషన్ ఇవ్వకుండా కాలయాపన చేస్తే రాష్ట్రంలో బీసీలందరూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేస్తే మరో తెలంగాణ ఉద్యమం పురావృతం అవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలపై కపట ప్రేమ చూపించకుండా, వెంటనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్ను ప్రకటించాలని అన్నారు. బీసీలకు న్యాయం చేసే పార్టీకి తమ మద్దతు ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీ నాయకులు కూడా తమ పార్టీ పై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలి

**–ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 2) : ప్రభుత్వ పాఠశాల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ అన్నారు. శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ నాయకులు భోజనం చేశారు. ప్రిన్సిపల్, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల డివిజన్ ఉన్న ప్రభుత్వ వసతి గృహాలు శిథిలావస్థలో ఉన్న వాటిని వెంటనే కూల్చివేసి నూతన బిల్డింగ్‌లో నిర్మించాలన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని చెప్పారు. వెంటనే తెలంగాణ రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేపడుతామన్నారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాకార్యదర్శి చరణ్‌గౌడ్, మణిగౌడ్, ఎండీ అలీ, బంటి, తరుణ్, విద్యార్థులు ఉన్నారు.

# దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం ప్రభుత్వ పాఠశాలల్లోనె నాణ్యమైన విద్య : ఎంఈఓ పాండు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 2) : దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని, ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని మండల విద్యాధికారి పాండు అన్నారు. శనివారం మండలంలోని గౌరారం గ్రామంలో గత ఐదు సంవత్సరాలుగా మూతబడి నేడు విద్యా బోధన కొనసాగిస్తున్న జీరో ఎన్రోల్మెంట్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఎంఈఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి విద్యార్థుల తల్లిదండ్రులు హాజరైన సమావేశంలో నెల రోజులుగా జరిగిన బోధన అభ్యసన ఫలితాల ప్రదర్శన తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులు ప్రదర్శించారు. అదే విధంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు గత నెల రోజులుగా దాతలు విరాళాలు అందజేసి దాతృత్వాన్ని ప్రదర్శించిన దాతల వివరాలు వెల్లడించిన ఎంఈఓ. న్యాలపట్ల నరేందర్ రెడ్డి, రూ. 1,20,000, శ్రీపాద వినోద్ రెడ్డి రూ.50,000, శెట్టిపల్లి రాకేష్ రావు రూ.30, 000, దోనదుల వెంకట రాములు రూ.10000, వెంకటాపురం శివ రూ.8000, టై,బెల్ట్,ఐడికార్డు,శెట్టిపల్లి వీరేశం స్కూల్ బ్యాండ్, రాఘవేందర్ దేశ నాయకుల ఫోటోలు పాఠశాలకు అందజేశారు. విరాళాలు అందజేసి దాతలందరిని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసా చారి, మండల విద్యాధికారి పాండు ఘనంగా సన్మానించి అభినందించారు.

# పీజీ ఎంట్రెన్స్‌లో కేశంపేట విద్యార్థి ప్రతిభ

**– హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో సీటు సాధించిన నరేందర్**



కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): దేశావ్యాప్తంగా నిర్వహించిన పీజీ ఎంట్రెన్స్ పరీక్షల్లో కేశంపేట మండలం కోనాయపల్లికి చెందిన సొప్పరి నరేందర్ అనే విద్యార్థి ప్రతిభను కనబరిచి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ ఆంత్రోపాలజీ విద్య నభ్య సించేందుకు అర్హత సాధించారు. పదవ తరగతి, ఇంటర్, బీఎస్సీ, ఎంఎస్సీ, ఎం.ఏ చదువును ప్రభుత్వ విద్యాల యాల్లో కొనసాగించి ఉన్నత చదువుకై దేశంలోనే పేరుగాంచిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఎం.ఏ ఆంత్రోపాలజీ విద్యనభ్యసించేందుకు సీటు సాధించడం పట్ల నరేందర్‌ను తల్లిదండ్రులు, గ్రామస్తులతో పాటు చదువు చెప్పిన పాఠశాల ఉపాధ్యాయులు, కళాశాలల అధ్యాపకులు అభినందించారు.

# రాజకీయ రణభేరి సభకు ఆర్యవైశ్యులంతా తరలిరావాలి

**– మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద శ్రీనివాస్ గుప్త**

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02): హైద్రాబాద్ ఎగ్జిబీషన్ గ్రౌండ్స్‌లో ఆదివారం నిర్వహించనున్న వైశ్య రాజకీయ రణభేరీ సభకు మండలంలోని అన్ని గ్రామాల ఆర్యవైశ్యులంతా తరలిరావాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చంద శ్రీనివాస్‌గుప్త కోరారు. మేమెంతో.. మాకంతా అన్న నినాదంతో చేపడుతున్న బహిరంగసభ విజయవంతానికి ఆర్యవైశ్యులంతా కృషిచేసి హైద్రాబాద్‌కు తరలిరావాలని ఆయన కోరారు. ఈ మేరకు శనివారం చంద్ర శ్రీనివాస్ గుప్త ఒక ప్రకటన విడుదల చేశారు.

# రాష్ట్రానికి ఏం చేశారని పాదయాత్ర చేస్తున్నారు...

● వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్... ● పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి..

**పరిగి. మేజర్ న్యూస్ ( ఆగస్ట్ 02)** రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ ఏం చేశారని పాదయాత్ర చేస్తున్నారని బిఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ప్రశ్నించారు. శనివార్ పరిగి పట్టణంలోకి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.....స్థానికల ఎన్నికల కోసం మరో నాటకాన్ని తెరలేపే ప్రయత్నంలో కాంగ్రెస్ పార్టీ ఇలాంటి ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలో తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ద్రోహం చేస్తున్నాయని ఆరోపించారు. పరిగి నియోజకవర్గంలో మహిళలు అందరూ కలిసి మహా లక్ష్మి పథకం రూ. 2500 కోసం నూతన అకౌంట్ ని ప్రారంభించారని మహిళల అకౌంట్ లో డబ్బులు ఎప్పుడూ వేస్తారని మహిళలు ఎదురు చూస్తున్నారని తెలిపారు. బిఆరెస్ పార్టీ నాయకుల మీద , బిఆరెస్ పార్టీ సోషల్ మీడియా పైన అధికార పార్టీ నాయకుల అండతో పోలీసుల కేసులు , బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. 6 గ్యారెంటీల అమలు చేసే వరకు బిఆర్ ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల తరఫున పోరాడుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఎంపీలు, బీజేపీ ఎంపీలు గెలిచిన నాటి నుంచి, నేటి వరకు తెలంగాణ రాష్టానికి ఏం సాధించి తీసుకొచ్చారో చెప్పాలన్నారు. 50 ఏళ్లుగా అధికారంలో ఉండి ఉన్న తెలంగాణ రాష్టాన్ని ఉడగొట్టి, తెలంగాణ రాష్ట్ర యువతను, ఆత్మహత్యల పాలు చేస్తున్న ఘనత కాంగ్రెస్ పార్టీకేదక్కుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ఒక్కసారి తప్పుడు వ్యక్తికి ఓటు వేసి మోసపోతే 5 సం,, రలు అనుభవించేయాల్సి ఉంటుందన్నారు. 420 హామీలు 6 గ్యారెంటీలు అమలు చేసే వరకు ప్రజల తరుపున బిఆర్ ఎస్ పార్టీ పోరాటం చేస్తుందన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి.

2023 ఎన్నికల సమయం నుంచి, నేటి వరకు వంద రోజుల్లో అమలు చేస్తాం అని చెప్పిన 6 గ్యారెంటీలు తెలంగాణ రాష్ట్రంలో పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం ప్రజలు అన్ని గమనిస్తున్నారు అని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగ్గిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. బిఆర్ ఎస్ పార్టీ నాయకులను ఎన్ని ఇబ్బందులకు గురి చేసిన రాబోయేది కేసీఆర్ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్రంలో గులాబీ జెండా ఎగరవేస్తామని, పార్టీ నాయకులకు అండగా ఉంటామని, ఎవరికి ఏం ఇబ్బంది కలిగించిన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.

# రూ.100 కోట్లతో శ్రీ వేంకటేశ్వర ఆలయ అభివృద్ధి

## రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యార్



ఆలయ అభివృద్ధి మ్యాపును పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

**కొడంగల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 2):** కొడంగల్ శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని రూ.100 కోట్లతో అభివృద్ధి పనులను చేపట్టి తిరుపతి తరహాలో తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ తెలిపారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా శనివారం కొడంగల్ పట్టణంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని దేవాదాయ కమిషనర్ వెంకట్ రావ్, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, ధార్మిక సలహాదారులు గోవింద్ హరిలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ ఆగమన శాస్త్రం ప్రకారం ప్రణాళిక బద్ధంగా ఆలయ అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు భక్తుల సౌకర్యార్థం తిరుపతి తరహాలో ఆలయ ప్రాంగణం లో కల్యాణ మండపం, కోనేరు అభివృద్ధి, ప్రసాదం కౌంటర్‌లు తదితర పనులతో త్వరలోనే పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సెక్రటరీ అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధిలో ఇళ్లు కోల్పోతున్న వారికి కేటాయించిన లేఅవుట్ చేసిన స్థలం, గోశాల, కోనేరును పరిశీలించారు. అంతకు ముందు ప్రిన్సిపాల్ సెక్రటరీకి ఆలయ ధర్మకర్తలు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ పునరుద్ధ. దరణ పనుల్లో భాగంగా సౌకర్యాల ఏర్పాటుపై వాస్తు శిల్పి సత్యనారాయణ మూర్తి కడా కార్యాలయంలో పవర్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, ఆలయ ఈవో రాజేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ఆలయంలో పూజా కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజా రామయ్యార్

# బిడ్డకు ముర్రుపాలె ఆరోగ్యం : ఐసీడీఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి

**కోట్ పల్లి, మేజర్ న్యూస్ (ఆగస్టు 02):** పుట్టిన బిడ్డకు ముర్రు పాలు ఎంతో ఆరోగ్యమని ఐసీడీఎస్ సూపర్ వైజర్ ధనలక్ష్మి అన్నారు. శనివారం కోట్ పల్లి మండల పరిధిలోని బుగ్గాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు, బాలింతలకు, మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ... బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంతేకాక బిడ్డకు మెదడు, జ్ఞాపకశక్తి చురుకుగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకు తల్లికి మధ్య అనుబంధం పెరుగుతుందని తల్లిపాలలో రోగ నిరోధక శక్తి ఎక్కువగా ఉండడం వల్ల బిడ్డ ఎలాంటి ఇన్ఫెక్షన్స్ బారిన పడకుండా ఉండటం జరుగుతుందన్నారు.



## వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా

# మొక్కలు నాటిన డిఆర్‌డిఓ శ్రీనివాస్...



**మోమిన్ పేట్, మేజర్ న్యూస్ (ఆగస్టు 02):** మోమిన్ పేట మండల కేంద్రం లోని ఈజీయస్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం డిఆర్‌డిఓ శ్రీనివాస్ మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... జీవకోటి మనుగడకు మొక్కలే ఆధార మని పేర్కొన్నారు. పర్యావరణ సంరక్షణ, వర్షాలు సమృద్ధి గా కురువాలన్న, ప్రతి ఒకరు బాధ్యతగా మొక్కలు నాటి రక్షించాలని ఆకాం క్షించారు. మోమిన్ పేట్ మండల కేంద్రంలో మరియు మండల పరిధిలోని మొరంగపల్లి, టేకులపల్లి, గోవిందా పూర్ గ్రామాలలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై.మహేందర్ రెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ యాదవ్, ఏపీవో శంకర్, కాంగ్రెస్ మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య, నాయకులు సిరాజుద్దీన్, మానయ్య, మల్ రెడ్డి, మహేందర్ చారి, భాస్కర్, సోమారపు రవి, ఏజాస్ పటేల్, సురేష్, కృష్ణ, పోచన్న, ఆయా గ్రామాల పంచాయతీ, కార్యదర్శులు సప్న మాధవి రాణి, జగన్ రెడ్డి ఈజీఎస్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పీరంపల్లి పాఠశాలను ఆకస్మికంగా

# తనిఖీ చేసిన మండల విద్యాధికారి



పాఠశాలను తనిఖీ చేస్తున్న మండల విద్యాధికారి

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 02):** కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థుల బోధన విధానాలపై నిశితంగా పరిశీలించారు. విద్యార్థులతో భోధన,మధ్యాహ్న భోజనం, ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా అమలు చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణ, చుట్టుపక్కల పిచ్చి పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయ వేళలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షుడు చింతకాయల జంగయ్య, గ్రామస్తులు మొగుల య్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

## మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్



**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు 02)** నేటి బాలలే రేపటి భావితరాల పౌరుల తరహాలోనే నేడు నాటిన మొక్కలే రేపటి భారీ వృక్షాలుగా తయారవుతాయని దేవరయంజాల్ మాజీ సర్పంచ్ గోల్డ్ శ్రీనివాస్ ముదిరాజ్ అన్నారు. తూముకుంట మున్సిపాలిటీ దేవరయంజాల్ లోని హనుమాన్ ,శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవాలయాలలో శనివారం వేదిక సన్ ఫ్లవర్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...... మొక్కలు నాటిపర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్ నరసింహారెడ్డి, వేదిక సన్ ఫ్లవర్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజాప్రభుత్వ హాయంలో సంక్షేమ పథకాలు నిరంతర



ప్రసంగిస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

- ప్రక్రియ.స్పీకర్.జి.ప్రసాద్‌కుమార్.
- ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం.
- అర్హులైన ప్రతి వారికి పథకాలు.

**మర్పల్లి మేజర్‌న్యూస్ (ఆగష్టు02)** ప్రజాప్రభుత్వం ఆహాయంలో సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియ అని,అర్హులైన ప్రతి వారికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ పక్క గృహాలుమోదలగు ప్రభుత్వ పథకాలు నిరంతరంగా మంజూరి చేస్తామని. ఎవ్వరు నిరాశకు గురి కావద్దని అర్హులైన ప్రతి వారు తమకు ఏమి కావాలో ధరఖాస్తు చేసుకుంటే చాలు ప్రభుత్వ అధికారులు విచారన చేసి ఆ యా పథకాలను మంజూరి చేస్తామని ఆయనతెలిపారు. మర్పల్లి మండలంలోని మార్కెట్ యార్డులో శనివారం కొత్తరేషన్ కార్డుల పంపిణికార్యక్రమంలో స్పీకర్ ముఖ్య అథిథిగా పాల్గోని ప్రసంగించారు. మర్పల్లి మండలానికివెయ్య రేషన్ కార్డుల కొరకు అప్రువల్ వచ్చిందని ఇప్పుడే కాకుండా కాంగ్రెస్ హాయంలలో ప్రజాసంక్షేమ పథకాలు నిరంతరంగా మంజూరి జరుగు తాయని ఆయన తెలిపారు.పేదల సంక్షేమము, రైతుల అభివృద్దే ప్రజాప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు.నియేజక వర్గానికి అత్యదిక నిధులు మంజూరి జరుగుతున్నాయని. కాంగ్రెస్ ప్రభుత్వ ఆయంలో సంక్షేమం అభివృద్ధి రెండు పాల్లలో జరుగుతుందని ఆయన తెలిపారు. చెరువల అభివృద్ధి కొరకు కొటాల్ది రూపాయలు మంజూరి జరుగుతున్నాయని కొట్‌పల్లి ప్రాజెక్టుకు 90 కొట్ల రూపాయలు మంజూరి చేసి 9 వేల ఎకరాలకుసాగునీటి సౌకర్యం కలించడం జరిగిందని తెలిపారు. కొట్‌పల్లిని పర్యాటక కేంధ్రంగా ఎంతో అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. ఈకార్య్కరమంలో అధికారులు తహాశిల్లార్ పురుశోత్తం,ఎంపిడిఓ రాజారాం, ఎంఇఓ అంజయ్య,కార్యదర్శీ లక్ష్మీకాంత్, ఆర్ఐ మాధవరెడ్డి,మార్కేట్‌చైర్మన్ మహెందర్ రెడ్డి, వౌస్‌చైర్మన్ మల్లేశ్‌యాదవ్,పారీ టఅధ్యక్షుడు సురేశ్‌యాదవ్,నాయకులు క్రిష్ణారెడ్డి,రాములు యాదవ్ రఫి, గణేష్,ఫస్సీశేఖర్‌యాదవ్, ఖలీమొద్దీన్, తదితరులు పాల్గోన్నారు.యూత అధ్యక్షుడు జగదీశ్వర్, యూత్‌కార్యకర్తలతో తరలి వచ్చారు.

## తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మాక్ పోలింగ్




మాక్ పోలింగ్ పోలింగ్‌లో ఉపాధ్యాయులు, విద్యార్థులు



**కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఆగస్టు 02):** మండలంలోని నేదునూరు తెలంగాణ ఆదర్శ పాఠశాల, కళాశాలలో శనివారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ, పోలింగ్ , ఈవీఎంలలో ఓటింగ్ విధానం కౌటింగ్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల విష్ణు ప్రియ పర్యవేక్షణలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఉపాధ్యాయులు పుష్పలత,సునీత, కరుణాకర్, సుమేర,హరీష్ ఆధ్వర్యంలో ఓటింగ్ ప్రక్రియ పాఠశాలలో 755 మంది విద్యార్థులకు 650 విద్యార్థులు ఓటు వేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస చారీ, కుముదిని,గురురాజ రెడ్డి,పరమేశ్వర్, సురేష్, గ్రేస్, జ్యోతి, వెంకటరమణ, పల్లవి,కిరణ్మయి, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంపుకొడుతున్న పోతాయిపల్లి చెరువు

- కలుషితమవుతున్న భూగర్భ జలాలు
- అనారోగ్యాల పాలవుతున్న స్థానిక ప్రజలు
- వ్యర్థాలు వేసే వారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి




వ్యర్థాలతో నిండిన చెరువు

**శామీర్ పేట,మేజర్ న్యూస్(ఆగస్టు 02):** మేడ్చల్ జిల్లా తూముకుంట పురపాలక సంఘం పరిధిలోని పోతాయిపల్లి చెరువు దుర్గంధభరితంగా తయారైంది. పోతాయిపల్లి చెరువుకు సమీపంగా నివాసముండే స్థానిక ప్రజలతోపాటు, ఇతర ప్రాంతాల నుండి ఆటోలో వచ్చి కుళ్ళిన వ్యర్థ పదా ర్థాలను చెరువులు ఇష్టానుసారంగా పడేస్తుండటం తో పోతాయిపల్లి చెరువులో ఉన్న నీరు పచ్చగా మారి కంపుకోడుతోంది. వ్యర్థ పదార్థాల వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి. వ్యర్థ పదార్థాలు వేయడంతో వీధి కుక్కలు అక్కడనే తిష్ట వేసి రోడ్డుపైకి రావడంతో వాహనదారులు పలుమార్లు ప్రమాదాలకు గురయ్యారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పోతాయిపల్లి చెరువు గ్రామానికి సమీపంలో ఉండటంతో అధికారులు ఎన్ని ఆదేశాలు జారీ చేస్తున్నా, ఎన్నిసార్లు శుభ్రం చేస్తున్నా దూర ప్రాంతాల నుండి ప్రజలు తమ ఇళ్ల నుంచి వచ్చే వ్యర్థాలను, చెత్తను తీసుకువచ్చి పోతాయిపల్లి చెరువు అంచులలో పడేస్తున్నారు. స్థానిక ప్రజలు వేసే చెత్త చెరువు అంచులలో నుంచి నీటిలోకి చేరి నిల్వ ఉండటంతో దుర్గంధభరితంగా మారుతుంది. దీంతో అందులో దోమలు తిష్ట వేయడంతో సమీప కాలనీల్లో దోమల బెడద ఎక్కువై స్థానిక ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ఒకవైపు నుంచి చెత్తాచెదారం వేయడం, మరోవైపు నుంచి మురుగునీరు చెరువులోకి వదిలేయడంతో చెరువులో నీరు పూర్తిగా పచ్చగా మారింది.



**పోతాయపల్లి చెరువులో చెత్తవేసే వారిపై చర్యలు తీసుకోవాలి : తీగుల్ల బిక్షపతి గౌడ్, పోతాయిపల్లి గ్రామస్తుడు**

ఇతర ప్రాంతాల నుండి ఆటోలో వచ్చి వ్యర్థ పదార్థాలను, కుళ్ళిన మాంసాన్ని పోతాయపల్లి చెరువులో వేయడం వల్ల చెరువు మొత్తం కలుషితమవుతుంది. చెరువులో వ్యర్థ పదార్థాలు వేసే వారిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి.

## రోడ్ల సమస్యలపై మంత్రికి వినతి



**మణికొండ, మేజర్ న్యూస్ (ఆగస్టు 2)**: మనికొండ మున్సిపల్‌లోని ఇరుకు రోడ్లు, ట్రాఫిక్ సమస్యలపై పలు ప్రమాదాలపై తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫి మంత్రి వర్యులు కొమటి రెడ్డి వెంక ట్‌రెడ్డిని మణికొండ మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాంకో హిల్స్ కొత్త రోడ్డునుండి పుప్పాల గూడ లక్ష్మీ నర సింహ స్వామి దేవాలయం సర్కిల్ వద్దకు పుప్పాల గూడ ప్రభుత్వ భూమి నుండి నూతన రోడ్డు నిర్మాణం పనులకు త్వరగా ప్రభుత్వ భూమిని కేటాయించాలని మరియు రోడ్డు నిర్మాణం పనులను త్వరగా చేపట్టేందుకు అధికారులను అదేశించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్, వర్కింగ్‌ప్రసిడెంట్ కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీ నారాయణ, మాజీ కోఅప్షన్ సభ్యులు అహ్మద్ షా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కొండారెడ్డిపల్లిలో ఉచిత వైద్యశిబిరం



కొండారెడ్డిపల్లిలో నిర్వహించిన వైద్యశిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు చేస్తున్న ఎస్‌విఎస్ యూనివర్సిటీ వైద్య బృందం

**కేశంపేట, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02):**
కేశంపేట మండలం కొండారెడ్డిపల్లిలో మహాబూబ్‌నగర్ ఎస్‌విఎస్ యూనివర్సిటీ వైద్య బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరం విజయవంతమైంది. వైద్య బృందం గ్రామంలోని సుమారు 300 మందికి 18 రకాల జబ్బులపై పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. రోగులకు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భరత్‌నందన్‌రెడ్డితో పాటు వైద్య బృందం, గ్రామస్తులు పల్లె బాలీశ్వర్, లింగం, సూరం శ్రీనివాస్, నాగయ్య, కృష్ణయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్, రామోజీ, శంకరయ్య, మల్లయ్య, మల్లేష్‌లతో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఫోర్జరీ పత్రాలతో మా ప్లాట్లను కబ్జా చేయాలని చూస్తున్నారు...

- అధికార పార్టీ నాయకుల పేర్లతో దిలీప్ రెడ్డి బెదిరింపులు...
- విలేకరుల సమావేశం విష్ణుపురి, శ్రీపాద కాలనీ ప్లాట్ల బాధితులు




**మేడిపల్లి మేజర్ న్యూస్ ఆగస్ట్ 02:**
ఫోర్జరీ పత్రాలతో మా ప్లాట్లను కబ్జా చేయడానికి కొందరు వ్యక్తులు ప్రయత్నాలు చేస్తున్నారని విష్ణుపురి,శ్రీపాద కాలనీ ప్లాట్ల బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్‌లో బాధితులు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని విష్ణుపురి,శ్రీపాద కాలనీలో సర్వేనెంబర్ 79/ఆ,124ఆ,125/ఆ,126/ఆ,122/ఆ లో భూ యజమానుల నుండి పోగుల నరసింహారెడ్డి జిపిఏ తీసుకున్ని ప్లాట్లు చేసి అమ్మగా మేము ప్లాట్లను కొనుగోలు చేశాము. వాటికి ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్ఆర్ఎస్, మున్సిపల్ పర్మిషన్ తీసుకొని నిర్మాణం చేసుకోవడానికి మేము మా స్థలం దగ్గరకు వెళ్లగా జమాల్, కాశీం భూ యజమానులతో తప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకొని దిలీప్ రెడ్డి అనే వ్యక్తి కొంతమంది గుండాలతో చంపుతామని బెదిరించి మాపై దౌర్జన్యం చేస్తుండగా 100కు కాల్ చేసి ఫోలీసులను ఆశ్రయించగా మొబైల్ వాహనంలో వచ్చిన పోలీసులు అక్రమార్కులకే వత్తాసు పలికి వారికే సహకరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికి పలుమార్లు పిఎస్‌లో ఫిర్యాదు చేసి కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చుకున్న పోలీసులు వారికే వత్తాసు పలుకుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా మాకు ప్రభుత్వం జోక్యం చేసుకుని న్యాయం చేసి మా ప్లాట్లను మాకు దక్కేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తోట శ్రీనివాస్ రెడ్డి, ధర్మారావు,కే వెంకటయ్య, రామారావు, జె.యన్.గౌడ్, ఎస్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ అమలు చేయాలి






ఆమనగల్లు మేజర్ న్యూస్ (ఆగస్టు0 2) : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న భవన నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది వేల పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షుడు వంగూరు రాములు అన్నారు. శనివారం పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా బిల్డింగ్ . కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ నాలుగో మహాసభలు ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు, జిల్లా గౌరవ అధ్యక్షుడు బ్రహ్మయ్య, జిల్లా అధ్యక్షులు జి కురుమయ్య, మండల కన్వీనర్ పెంటయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ డబ్ల్యూ కార్డు ఉన్న ప్రతి కార్మికునికి షరతులు లేకుండా కార్డులు రెన్యువల్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు పది లక్షలు, సహజ మరణం చెందిన వారికి ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్నికోరారు. అదేవిధంగా ప్రసూతి కానుక కింద మహిళా కార్మికులకు ఒక లక్ష ఇవ్వాలని వారు సూచించారు. ఈ సమావేశానికి వివిధ మండలాలకు చెందిన పలువురు భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలి : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలు సమర్థవంతంగా పని చేయాలని పార్టీ వాణిని ప్రజల్లో బలంగా వినిపించాలని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. శనివారం ఆయన నియోజకవర్గానికి చెందిన సోషల్ మీడియా కార్యకర్తలతో కూకట్ పల్లి నియోజకవర్గ శ్రీహేమదుర్గా భవన్ లో గల కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ చేపట్టిన ప్రతి కార్యక్రమం సోషల్ మీడియా ద్వారానే ఎక్కువగా ప్రజలకు చేరుతుందని అలాంటి మీడియాను ఒక ఆయుధంలా ఉపయోగించి పార్టీ వాయిస్ ను ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలన్నారు. పార్టీ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై అయన కమిటీ సభ్యులు నుండి సలహాలు, సూచనలు తీసుకున్నారు. త్వరలోనే నియోజకవర్గానికి సంబంధించి కొత్త కమిటీని నియమిస్తామన్నారు.

# గుడ్డి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

## .: ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :దారుణమైన పరిస్థితిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని, తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం గుడ్డిగా పాలనా కొనసాగిస్తుందని ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, ఆప్ తెలంగాణ రాష్ట్ర బాద్యులు ప్రియాంక కక్కర్ ఆరోపించారు. హైదరాబాద్, బషీర్ బాగ్, దేశోద్ధారక భవన్ లో శనివారం జరిగిన విలేఖరుల సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర డాక్టర్ దిడ్డి సుధాకర్ తోకలసి ఆమె మాట్లాడుతూ గత 75 సంవత్సరాలలో భారత దేశాన్ని పాలించిన కాంగ్రెస్, ప్రస్తుతం పాలిస్తున్న బీజేపీ లు ప్రజలను లూటీ చేసి తమ

పిల్లలకు మంచి చదువుకోసం విదేశాలకు పంపిస్తున్నారని, ఈ దేశంలో సామాన్య ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలే దిక్కు అని, ఈ పాఠశాలలు అత్యంత దారుణమైన పరిస్థితులలో ఉన్నాయని తెలిపారు. తెలంగాణాలో ఇంకా ప్రభుత్వ బడులు దయనీయమైన పరిస్థితులలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రైవేట్ విద్య సంస్థలు ఫీజుల పేరుతో లక్షల్లో దోపిడీ చేస్తున్నారని, దింతో పేద ప్రజలతోపాటు మధ్యతరగతి ప్రజలు కూడా తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని చెప్పారు. దేశంలో కాంగ్రెస్, బీజేపీ దొందుదొందే అని, కేంద్రంలో బీజేపీ కొనసాగిస్తున్న దోపిడీ విధానాలనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణాలో ఏ ప్రభుత్వ పాఠశాలలు చుసిన కనీస మౌలిక సౌకర్యాలు లేవని, ఒక గదిలో నాలుగు క్లాసులు బోధించడం, ఉపాధ్యాయుల కొరత, టాయిలెట్లు లేకపోవడం, విరిగిన బ్లాక్ బోర్డులు, ముళ్ళతో కూడిన చెక్క డెస్కులు, సీట్లు, సిమెంట్ లేని గోడలు లేదా చెట్టు కింద చదువులు, స్కూళ్ల ముందు గుంతలు వంటి దారుణమైన సమస్యలు ఉన్నాయని, ప్రభుత్వ పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందని ఆమె విమర్శించారు. తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, సాంఘీక సంక్షేమ వసతి గృహలు, గురుకులాలలో కలుషిత ఆహారం తిని విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురవుతున్నారని రోజు వార్త పత్రికల్లో ప్రచురమౌతున్నాయని, గత నెలలో కలుషిత ఆహారం తిని ఒక విద్యార్థిని మరణించిందని గుర్తు చేసారు. నాణ్యమైన విద్య, పౌష్టిక ఆహారం అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రి గా ఉన్నపుడు విద్యా సంస్కరణలతో ఢిల్లీ ప్రభుత్వ విద్యా వ్యవస్థలో గణనీయమైన మెరుగుదలలు కనిపించాయని, ప్రభుత్వ పాఠశాల ఫలితాలు ప్రైవేట్ పాఠశాలలను అధిగమించాయని గుర్తు చేసారు. ప్రజలను పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి మంచి విద్య ఒక్కటే మార్గం అని, తెలంగాణాలో నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యా సంస్కరణలు అమలు చేయదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అరవింద్ కేజ్రీవాల్ దగ్గర ట్యూషన్ తీసుకోవాలని, అందుకు అపాయింట్మెంట్ ఇప్పించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ప్రియాంక కక్కర్ తెలిపారు.

# తల్లిపాలు ఆహారం మాత్రమే కాదు.. ఇది ఒక పోషక పదార్థం

- ప్రకృతి ప్రసాదించిన మొదటి సూపర్‌ఫుడ్ 'తల్లి పాలు'
- అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ డాక్టర్ స్వాతి గోగినేని
- ఆగస్టు 1 నుంచి 7 వరకు 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'



**Dr. Swathi Gogineni**
Consultant – Obstetrics & Gynecology,
Infertility Specialist & Laparoscopic Surgeon,
Apollo Cradle and Children's Hospital,
Jubilee Hills, Hyderabad.

హైదరాబాద్, మేజర్ న్యూస్ : తల్లిపాలు ఆహారం మాత్రమే కాదని, ఇది ఒక పోషక పదార్థం అని అపోలో క్రెడిల్, చిల్డ్రన్స్ హాస్పిటల్ (జూబ్లీ హిల్స్) వంధ్యత్వ నిపుణులు, లాపరోస్కోపిక్ సర్జన్, కన్సల్టెంట్ – ప్రసూతి, గైనకాలజీ డాక్టర్ స్వాతి గోగినేని తెలిపారు. ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'ను పురస్కరించుకొని ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. శిశువు అవస రాలకు అనుగుణంగా సజీవమైన పోషక పదార్థాలు కలవన్నారు. ఇందులో ప్రోటీన్లు, కొవ్వులు, కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, యాంటీబాడీలు సమతుల్యతలో ఉంటాయన్నారు. ఇవి శిశువు ఎదుగుదలకు తోడ్పడతాయన్నారు. రోగ నిరోధక శక్తిని పెంపొందించేందుకు సహాయ పడతాయన్నారు. 'బ్రెస్ట్‌ఫీడింగ్ వీక్'ను వరల్డ్ అలయన్స్ ఫర్ బ్రెస్ట్‌ఫీడింగ్ యాక్షన్ నిర్వహిస్తున్నాయన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, యూనిసెఫ్ మద్దతు ఇస్తున్నాయని పేర్కొన్నారు. బ్రెస్ట్‌ఫీడింగ్ వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాదని, ఇది ఒక ప్రజారోగ్య కర్తవ్యం కూడా అన్నారు. ప్రసవం తర్వాత మొదటగా ఉత్పత్తి అయ్యే పాలను 'కొలస్ట్రమ్' అంటారన్నారు. ఇది 'లిక్విడ్ గోల్డ్' అని పిలవబడుతుందన్నారు. ఎందుకంటే, అధికంగా యాంటీబాడీలు, పోషకాలు ఉంటాయని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. శిశువు పుట్టిన తర్వాత మొదటి ఆరు నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం ద్వారా శిశు మరణాల రేటును తగ్గించవచ్చున్నారు. న్యుమోనియా, డయేరియా, భవిష్యత్తులో వచ్చే స్థూలకాయం (ఒబెసిటీ) వంటి అనారోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పించవచ్చున్నారు. ఆరు నెలల తర్వాత కూడా పోషకాహారంతో తల్లిపాలును కొనసాగిస్తే శిశువు బలంగా పెరగడంలో సహాయపడుతుందని తెలిపారు. తల్లిపాలలో ఉండే యాంటీబాడీలు శిశువును వైరస్‌లు, బ్యాక్టీరియా లాంటి ఇన్ఫెక్షన్‌ల నుంచి రక్షిస్తాయన్నారు. ఈ పాలలో ఉండే కొవ్వు శిశువుల మేధా వికాసం, చూపును వృద్ధి చేస్తాయన్నారు. ఆకస్మిక శిశు మరణాలు తగ్గుతున్నాయని పరిశోధనలో వెల్లడైందన్నారు . తల్లి పాలు ఇచ్చే ప్రక్రియ తల్లీ బిడ్డల మధ్య చర్మ స్పర్శను పెంపొందిస్తుందన్నారు. ఇది భావోద్వేగ బంధాన్ని బలపరుస్తుందని తెలిపారు. తల్లిపాలు ఇచ్చే ప్రక్రియ గర్భాశయం మునుపటి పరిమాణానికి త్వరగా చేరుకోవడంలో సహాయపడుతుందన్నారు. పాలు ఇవ్వడం ద్వారా అదనపు కేలరీలు ఖర్చవుతాయన్నారు.

# హైదరాబాద్‌లో తొలి ఎఫ్.ఎల్. జాబ్ ఫెయిర్ ప్రారంభం

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ప్రముఖ మహిళల వ్యాపార సంస్థ ఫిక్కీ మహిళా.ఎఫ్.ఎల్. వో తన తొలి జాతీయ స్థాయి జాబ్ ఫెయిర్‌ను శనివారం సికింద్రాబాద్‌లోని అవినాష్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌లో నిర్వహించింది. ఈ వేడుకను హైదరాబాద్ కలెక్టర్ హరి చందన దాసరి, ఐ. ఏ .ఎస్ మరియు ఎఫ్.ఎల్. వో మాజీ జాతీయ అధ్యక్షురాలు పింకీ రెడ్డి ప్రారంభించారు. ఈ జాబ్ ఫెయిర్‌లో హెచ్.డి. ఎఫ్.సి. బ్యాంక్, పే . టి.ఎం., జస్ట్ డేల్ , గ్రన్యువల్ , క్రీమ్ స్టోన్, డాక్టర్ రావ్ ఈ.ఎం.టి తదితర 35 కంపెనీలు పాల్గొన్నాయి. 1,200 మంది యువత ఉపాధి అవకాశాల కోసం హాజరయ్యారు. సేల్స్, డిజిటల్ మార్కెటింగ్, అకౌంట్స్, అడ్మిన్ విభాగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. ఈ సందర్భంగా హరి చందన మాట్లాడుతూ, "ఉద్యోగదారులు%-%ఉద్యోగార్థుల మధ్య గ్యాప్ తగ్గించేందుకు ఇది సమయోచిత ప్రయత్నం" అన్నారు. ఎఫ్ .ఎల్. ఓ చైర్‌ప్రసన్ ప్రతిభా కుందా మాట్లాడుతూ, "ఇది మొదటి విడత మాత్రమే, దేశవ్యాప్తంగా విస్తరిస్తాం" అన్నారు. డి .ఈ.ఈ.టి డైరెక్టర్ జె. రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, ఇప్పటివరకు 90,000 మంది ఉద్యోగార్థులు డి.ఈ.ఈ.టి లో నమోదు కాగా, 10,000 ఖాళీలు ప్రస్తుతం అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# యువత ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంచుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**- సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్**



సమావేశంలో మాట్లాడుతున్న సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఆగస్టు 2):** "మేరా యువ భారత్" కార్యక్రమం కింద రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ కార్యాలయంలో "యూత్ వర్క్‌షాప్ ఆన్ ఫ్లాగ్‌షిప్ స్కీమ్స్" నిర్వహించబడింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్య పథకాలపై యువతకు అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ సదస్సు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ – "డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, చదువు పూర్తి చేసిన యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాలు పొందాలి. దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలి" అని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి టి. ఐజయ్య మాట్లాడుతూ – కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వివిధ ముఖ్య పథకాల ప్రయోజనాలను యువతకు వివరిస్తూ అవగాహన కల్పించారు. డిఆర్డిఏ డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ – సెర్ప్ ద్వారా యువత కిషోర సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎల్డిఎం శివ ప్రసాద్ ఎంఎస్ఎంఇ, పై చదువులు, ఉద్యోగ అవకాశాలు, స్వయం ఉపాధి అంశాలపై సమగ్రమైన అవగాహన అందించారు. డిఐసి అధికారి ఎం. మాధురి పరిశ్రమల శాఖ ద్వారా అందిస్తున్న సేవలు, పథకాలను వివరించారు. రమేష్ కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరాలు తెలియజేసి యువతలో అవగాహన పెంపొందించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపర్వైజర్ వెంకటరావు, అక్షయ్ (డిఐసి), దివాకర్ (డిఆర్డిఏ), ఉప్పల్, ఘట్‌కేసర్, మల్కాజిగిరి ప్రాంతాల వివిధ కళాశాలల విద్యార్థులు, యువకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ విశ్వనాథ్ కుమార్, మై భారత్ వాలంటీర్లు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న యువత..

# ప్రముఖ పుణ్యక్షేత్రం జుంటుపల్లి శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో శ్రావణ శోభ..

**● పోటెత్తిన భక్తులు ● భక్తులకు అన్నదానం, ప్రసాద వితరణ**
**● తాండూరు బిచ్చల శ్రీలక్ష్మీవాణి అరవింద్**



**యాలాల మేజర్ న్యూస్ (ఆగస్టు 02)** తాండూర్ నియోజకవర్గంలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో ఒకటి యాలాల మండలం పరిధిలోని జుంటుపల్లి దగ్గరలో ప్రసిద్ధిగాంచిన స్వయంభుగా వెలసిన రెండవ భద్రాదిగా పిలువబడే జుంటుపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో రెండవ శ్రావణ శనివారం పోటెత్తిన భక్తులు వివిధ గ్రామలకు చెందిన భక్తులు వంటవారపు చేసుకుని ఉపవాసలు విడిచారు తాండూరు పట్టణానికి చెందిన ప్రొఫెషనల్ కొరియర్ బిచ్చల శ్రీలక్ష్మీవాణి అరవింద్ దంపతులు అన్నదానం నిర్వహించారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు,ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ



ప్రధానార్చకులు వదిరాజ్ జోషి, వేదమంత్రోచ్ఛారణల తో అభిషేకం నిర్వహించి మరేన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని మనసారా ఆశీర్వదించి తీర్ధ ప్రసాదాలను అందజేసిన అనంతరం అలయ మాజీ చైర్మన్ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు అన్నదానం నిర్వహించిన బిచ్చల శ్రీలక్ష్మీవాణి అరవింద్ దంపతులను ఘనంగా సన్మానించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదన్నారు.అన్నం పరబ్రహ్మ స్వరూపమ న్నారు. ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ఫ్యామిలీ ఫౌండర్ సభ్యులు రాఘవేందర్ రావు,హన్మంత్ రావు,పార్ధసారధిరావు అడ్వకేట్ ,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి వివిధ గ్రామలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# పెండింగ్‌లో ఉన్న స్కావేంజర్ జీతాల సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**● తాండూరు ఎమ్మెల్యేకు పీఆర్టీయూ వినతి**
**● వెంటనే కలెక్టర్‌తో మాట్లాడిన ఎమ్మెల్యే**



**యాలాల మేజర్ న్యూస్:(ఆగస్టు 2)**
జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు,మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న స్కావెంజర్లకు వేతనాల కోసం గ్రాంట్ నిధులు మంజూరు చేయించాలని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని పీఆర్టీయూ నేతలు కోరారు. శనివారం యాలాల మండల పీఆర్టీయూ శాఖ ద్వారా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని మర్యాదపూర్వకం గా కలిసిన పిఆర్టియు యాలాల అధ్యక్షులు కృష్ణ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ... జిల్లాలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత,ఉన్నత పాఠశాల్లో పరిశుభ్రత, మరుగుదొడ్ల నిర్వహణ, మొక్కలకు నీరు పోయడానికి సేవాభావంతో స్కావెంజర్లను నియమించుకున్న విషయాన్ని గుర్తుచేశారు.వారికి 3 నెలల వేతనాన్ని స్కూల్ మేయింటెన్స్ నుంచి చెల్లించడం జరిగిందని, 7 నెలలకు సంబంధించి గ్రాంట్ విడుదల కాలేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు.వెంటనే ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పందించి వికారాబాద్ జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. స్కావెంజర్ గ్రాంట్ నిధులు మంజూరు చేయించేలా చూడాలని కోరారు.జిల్లా కలెక్టర్ ద్వారా గ్రాంటు నిధులు మంజూరు చేసేలా చూస్తానని ఎమ్మెల్యే భరోసా అందించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ నాయకులు కృష్ణారెడ్డి, రాములు,శ్రీధర్ రెడ్డి, మొగులప్ప,నర్సిరెడ్డి, ఎల్. నర్సిరెడ్డిలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా... పదవీ బాధ్యతల స్వీకరణ వేడుక


ఇన్విస్టీచర్ వేడుకలో పాల్గొన్న ప్రముఖులు..

**మేడ్చల్,మేజర్ న్యూస్ (ఆగస్టు 2):**
మేడ్చల్ శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో శనివారం పదవీ బాధ్యతల స్వీకరణ (ఇన్విస్టీచర్) వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ సామర్థ్యాలు, సామూహిక బాధ్యతాభావం పెంపొందించడమే లక్ష్యంగా పాఠశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని చేపడుతుంది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మేడ్చల్ ఎస్సై యతీష్ చంద్ర, ఏజీఎం జీవీ రమణ, అసోసియేట్ ఏజీఎం కె. శ్రీనివాస్, జనరల్ కో– ఆర్డినేటర్ ఎక్స్. రవి, అసిస్టెంట్ జనరల్ కో– ఆర్డినేటర్ సోమేశ్ హాజరయ్యారు.పాఠశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన విద్యార్థుల క్యాబినెట్ సభ్యులకు బ్యాడ్జీలు అలంకరించి పదవీ బాధ్యతలు అప్పగించారు. విద్యార్థులు ప్రమాణస్వీకారం చేస్తూ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ – "నాయకత్వం అనేది కేవలం పదవికాదు, అది నిస్వార్థ సేవతో కూడిన బాధ్యత. విద్యార్థుల్లో నైతిక విలువలు, సేవా భావం, సామూహిక బాధ్యతల్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయి" అని పేర్కొన్నారు.



కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డిఎంఈ డా. నరేందర్ కుమార్



**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 02):** వికారాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు డాక్టర్ నరేందర్ కుమార్ సందర్శించారు. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే లలితా దేవి, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి స్వాగతం పలికి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. అనంతరం రాష్ట్ర వైద్య విద్య సంచాలకులు ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. వైద్యులకు ఆసుపత్రిలో సేవల విస్తరణ కొరకు తగు సూచనలు చేశారు. అనంతరం వికారాబాద్ పట్టణంలోని పాత ఆసుపత్రి లో నిర్వహిస్తున్న మాతా శిశు సంరక్షణ సేవలను పరిశీలించారు. ఆసుపత్రిలో వివిధ విభాగాలలో జరుగుతున్న రిపేర్లు మరియు మార్పులను పరిశీలించి తగు సూచనలు చేశారు. మాతా శిశు సంరక్షణ వార్డులో చికిత్స పొందుతున్న రోగులతో వారికి అందుతున్న సేవల గురించి తెలుసుకున్నారు. అనంతరం రామయ్య గూడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఇక్కడ అందజేస్తున్న సేవలకు సంబంధించి వివరాలు తెలుసుకోవడమే కాకుండా రికార్డులను పరిశీలించారు. ప్రస్తుతం సీజనల్ డిసీస్ అధికంగా నమోదయ్యే అవకాశం ఉంది కాబట్టి వైద్యులందరూ కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు సేవలు అందించడమే కాకుండా, క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. లలితాదేవి, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రాజ్యలక్ష్మి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ రామ చంద్రయ్య, వివిధ విభాగాల వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# తాండూరు సెగ్మెంట్‌లోని అన్నీ టెంపుల్స్‌ను అభివృద్ధి చేస్తా...

**● నేను మాటల్లో చెప్పను, చేతల్లో చూపిస్తాను ● తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ వెల్లడి**



**తాండూరు మేజర్ న్యూస్ :(ఆగస్టు 2)** తాండూరు టౌన్‌తో పాటు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న దేవాలయాలను అభివృద్ధి చేస్తా అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డీ పేర్కొన్నారు. తాను అందరి మాదిరిగా మాటల్లో చెప్పను అని అభివృద్ధి చేసి చూపిస్తాను అని ఆయన పేర్కొన్నారు. తాండూరు కు సంబంధించి హిందూ ఉత్సవ కేంద్ర సమితి కి యాభై లక్షల రూపాయలతో నిర్మించే భవన నిర్మాణానికి శనివారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ మాట్లాడుతూ ఈ భవన నిర్మాణం కు డిఎంఎఫ్‌టీ గ్రాంట్ నుండి యాభై లక్షలు ఇస్తున్నట్లు చెప్పారు తాండూరు నియోజకవర్గం లో ఉన్న అన్నీ టెంపుల్స్ ను అభివృద్ధి చేస్తా అన్నారు ఎన్నో ఏళ్ల కళ ఇప్పుడు సహకారం కావడం జరిగింది అన్నారు. తాండూరులో అన్నీ దేవాలయాలకు నూతన కమిటీ లు వేయడం జరిగింది అన్నారు భద్రప్ప టెంపుల్ కు చాలా మంది టెంకాయలు కొట్టరే తప్ప అభివృద్ధి చేయలేరు అని, ఇటీవనే పెద్ద మొత్తం నిధులతో అన్నదానభవనం నిర్మించడం జరిగింది అన్నారు జూంటి పల్లీ, లోని శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయం, ఏకంబర టెంపుల్‌కు ప్రత్యేక రోడ్లు వేయడం జరిగింది అన్నారు.

గుడులతో పాటు బడులను కూడా బాగుచేస్తున్నాం అని అన్నారు. ఎన్నికల సమయంలో మాత్రం పార్టీలు అని, మిగితా టైమ్‌లో అభివృద్ధి అని చెప్పారు. అందరికీ అన్నీ రకాలుగా సహాయ సహకారాలు అందిస్తా అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డీ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో ఉమ్మడి జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, మున్సిపల్ మాజీ చెర్మన్ శ్రీమతి స్వప్న, నేతలు నర్సిములు, డాక్టర్ సంపత్ కుమార్, రాజు గౌడ్, ప్రభాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న కలెక్టర్..

మొదటిపేజీ తరువాయి...

గత ఆరు నెలలుగా ఉండడానికి ఇల్లు లేక ఇబ్బంది పడుతున్న కుటుంబ సభ్యులను ఆదుకునేందుకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. శనివారం పట్టణ కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పనులను పర్యవేక్షణలో భాగంగా ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో ఒక నిరుపేద కుటుంబ సభ్యులతో కలిసి ఉన్న వారి యోగక్షేమవాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ కుటుంబంలో కుటుంబ యజమాని నారాయణ ఇతని కుమారుడు వెంకటేష్, కోడలు పద్మమ్మ, తల్లిదండ్రులను కోల్పోయి తాత దగ్గరే ఉంటున్న మనవడు నర్సింలు గత ఆరు నెలలుగా సొంత ఇల్లు లేక ఎక్కడో ఒక దగ్గర షెల్టర్ చూసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నీరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యులకు ఆధార్ కార్డు పొందే విధంగా అధికారులు సహకరించాలని తహసిల్దార్ కు సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న నర్సింలు అనే బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించాలని వైద్యాధికారికి కలెక్టర్ సూచించారు.



తహశీల్దార్ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్.

బాలుడి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.10 వేల రూపాయల నగదును కలెక్టర్ అందజేశారు. కలెక్టర్ తో పాటు జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఆర్డిఓ వాసు చంద్ర, డిఎంహెచ్ఓ లలితా దేవి, డిడబ్ల్యూఓ కృష్ణవేణి, తాసిల్దార్ వెంకటేశ్వరి, మున్సిపల్ కమిషనర్ వెంకటయ్యలు ఉన్నారు.

# పింఛన్‌ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలి




మహా గర్జనలో మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ

## ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ

**కొడంగల్, మేజర్‌న్యూస్ (ఆగస్టు 2):**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన పింఛన్‌ల పెంపు హామీని వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం కొడంగల్ పట్టణంలోని కేఎస్‌వీ ఫంక్షన్ హాలులో నిర్వహించిన దివ్యాంగులు, చేయూత పింఛన్‌ల మహా గర్జన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి రేవంత్ సర్కార్ రాష్ట్రంలోని దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారు లందరికీ పింఛన్‌లు పెంచకపోతే రాజకీయ మూల్యం తప్పదన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయూత పథకం ద్వారా దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారులకు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో పింఛన్‌లు పెంచి ఇస్తామని హామీ ఇచ్చినా నేటి వరకు అమలుకు నోచుకోలేదన్నారు.

తెలంగాణ రాష్ట్రం కంటే లోటు బడ్జెట్ ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఇచ్చిన హామీల అమలుకు పింఛన్‌లు పెంచి ఇస్తున్నారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చాక నెల రోజుల్లోనే హామీలు అమలు చేస్తానన్న రేవంత్ సర్కార్ 20 నెలలు గడుస్తున్నా..

ప్రతిపక్ష పార్టీలు నిలదీయకపోవడం వారి వైఫల్యానికి నిదర్శనమ న్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఈ నెల 13న హైదరాబాద్‌లో తలపెట్టిన మహాగర్జనకు ముందే పింఛన్‌ల పెంపుతో చేయూతను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎంఎస్‌పీ, అంబేడ్కర్ ప్రజా, అంబేడ్కర్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# తల్లి పాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం

**● చెల్లాపూర్‌లో తల్లిపాల వారోత్సవాలు ● అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ**



**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఆగస్టు 02)** పుట్టిన వెంటనే గంటలోపు బిడ్డకు ముర్రుపాలు పట్టాలని, 6నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ అన్నారు. ఈనెల 1 నుంచి 7వరకు జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా శనివారం వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని చెల్లాపూర్ అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అప్పుడే పుట్టిన బిడ్డకు ముర్రు పాలు తాగిస్తే, బిడ్డకు రోగ నిరోధక శక్తి బాగా పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చెల్లాపూర్ పంచాయతీ కార్యదర్శి రమాదేవి, అంగన్వాడీ టీచర్లు హన్య నాయక్ తండా అనురాధ, హిర్యా నాయక్ తండా ప్రమీల, దీప్లా నాయక్ తండా సునితా, ఎఎన్‌ఎం సుజాత, ఆశా వర్కర్ లావణ్య, చిన్నారులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తింసాన్‌పల్లి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంను ప్రారంభం చేయించిన జిల్లా విద్యాధికారి రేణుకదేవి



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (అగష్టు 02):** పెద్దేముల్ మండల తింసాన్‌పల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా విధ్యాధికారి (డీఈఓ) రేణుకదేవి శనివారం తనికి చేశారు. పాఠశాల ప్రారంభం నుండి మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పెట్టడం లేదన్న విషయం తెలియడంతో మధ్యాహ్న భోజన ఆయతో పాటు పాఠశాల ప్రదానోపాధ్యాయుడు పకృజాతను పిలచి మాట్లాడారు. పాఠశాలల్లో 12 మంది విద్యార్థులు ఉంటే తమకు కూలి గిట్టడం లేదని, మూడు నెలలకు ఓ సారి బిల్లులు వస్తే మాకు చేసిన అప్పులు ముప్పవు తున్నాయని, మార్కెట్లో ఎవరు వంట సామాగ్రి ఉద్దెర ఇవ్వడం లేదని వంట ఆయ చేప్పడంతో వారిని పిలచి పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్, మండల విద్యాధికారి నర్సింగ్‌రావుతో పాటు గ్రామ పెద్దల సమక్ష్యంలో డీఈఓ వంట ఆయను పిలచి, ఇది మీ ఊరు ... పాఠశాలల్లో చదివే పిల్లలు మీ పిల్లలు ... మీరు వంటలు చేయకపోతే మీ పిల్లలే ఉప వాసంతో ఉంటారు. మీరు న్యాయం చేస్తానని చెప్పి డీఈఓ రేణుకదేవి ఎట్ట కేలకు తింసాన్‌పల్లి పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకాన్ని ప్రారంభం చేశారు. మధ్యాహ్న భోజన బిల్లులు కూడ సక్రమంగా వచ్చేల చర్యలు తీసుకుంటానన్నారు. ఇదే మాదిరిగ మండలంలో ఏ దైన పాఠశాల ఉందని ఎంఈఓ నర్సింగ్‌రావును అడుగగా ఎక్కడ లేదని చెప్పారు. పాఠశాలల్లో ఏ దైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. అనంతరం పెద్దేముల్ బాలుర ఉన్నత పాఠశాలకు వచ్చి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెను ప్రకారం భోజనం పెట్టాలని, గుడ్లు తప్పకుండా ఇచ్చేల చుడాలని పాఠశాల హెచ్ ఎం సునితకు తెలియచేవారు. వారితో పాటు పెద్దేముల్ తహసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్ ,ఎంఈఓ నర్సింగ్‌రావు తదిరుతుల ఉన్నారు.

